ప్రజాశక్తి

బుధవారం 21 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

సిఎం పర్యటన 4 గంటలే..

- 23న ఒంగోలుకు రానున్న ముఖ్యమంత్రి జగన్
- ఏర్పాట్లు చేస్తున్న అధికార యంత్రాంగం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 23న ఒంగోలు రానున్నారు. సిఎం పర్యటన 4 గంటలు సాగనుంది. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేసింది. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 23న ఉదయం 9.40 గంటలకు తాడేపల్లి హెలీప్యాడ్ నుంచి ఒంగోలు మండలం ఎన్.అగ్రహారం బయలుదేరతారు. ఉదయం 10.15 గంటలకు ఎన్.అగ్రహారం హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 10.15 నుంచి 10.25 గంటల వరకు సిఎం ప్రజాప్రతినిధులను కలుసుకుంటారు. 10.25 గంటలకు హెలీప్యాడ్ నుంచి రోడ్డు మార్గంలో పైలాన్ వద్దకు చేరుకొని పైలాన్‌ను ఆవిష్కరిస్తారు. ఉదయం 10.40 గంటలకు పైలాన్ నుంచి సభాస్థలికి బయలుదేరతారు. 10.45 గంటలకు సభాస్థలికి చేరుకొని ఒంగోలు పట్టణ తాగునీటి పథకానికి శంకుస్థాపన చేస్తారు. 10.50 నుంచి 11 గంటల వరకు సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్టాళ్ళను సందర్శిస్తారు. 11.05 గంటలకు ముఖ్యమంత్రి సభా వేదికకు చేరుకుంటారు. ఉదయం 11.05 నుంచి 11.10 గంటల వరకు ప్రకాశం జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి స్వాగతం పలుకుతారు. 11.10 నుంచి 11.20గంటల వరకు అతిథులు ప్రసంగిస్తారు. 11.20 నుంచి 11.25 గంటల వరకు ఆడియో విజువల్ ప్రదర్శిస్తారు. 11.25 నుంచి 11.35 గంటల వరకు లబ్ధిదారులు ప్రసంగిస్తారు. 11.35 నుంచి 12.35 గంటల వరకు సభలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రసంగిస్తారు. 12.35 నుంచి 12.40 గంటల వరకు అదనపు సిసిఎల్‌ఎ ఏఎమ్‌డి ఇంతియాజ్ వందన సమర్పణ చేస్తారు. 12.40 గంటలకు సిఎం సభాస్థలి నుంచి హెలీప్యాడ్‌కు బయలుదేరతారు. 12.45 గంటలకు ఎన్.అగ్రహారం హెలీప్యాడ్‌కు బయలుదేరతారు. 12.45 గంటలకు 1.45 గంటల వరకు సిఎం జగన్మోహన్ రెడ్డి స్థానిక నేతలతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 1.50 గంటలకు హెలీప్యాడ్ నుంచి తాడేపల్లికి బయలుదేరతారు. మధ్యాహ్నం 2.25 గంటలకు తాడేపల్లి చేరుకుంటారు.

అన్నీ సిఎం వచ్చే రోజే.?

- రాజకీయ అస్పష్టతకు పరిష్కారాలు లభిస్తాయనే చర్చ
- ఇంకా జగన్ మనసు మార్చుకుంటారేమో అనే ఆలోచనలో మాగుంట
- ఒంగోలు సభలో అభ్యర్థులపై సిఎం మాటలే కీలకం

ఇటీవల ఒంగోలులో రోశయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఒకే వేదికపై మాగుంట, బాలినేని (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మరో రెండు రోజుల్లో సిఎం జగన్ జిల్లాకు రానున్నారు. ఒంగోలు నగరంలో పేద లకు ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ సభకు కనీసం 50 వేల మందికి తగ్గకుండా జనసమీకరణ చేయాలని ఆలోచిస్తున్నారు. మాజీ మంత్రి బాలినేని కూడా నగరంలో పర్యటిస్తూ పట్టాల నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఇదంతా ఒక్కెత్తయితే సిఎం జగన్ రాక రాజకీయంగానూ ఎంతో ప్రాధాన్యత సంతరిం చుకుంది. రాజకీయ అస్పష్టతకు పరిష్కారం అదే రోజు దొరుకుతుందనే చర్చ సాగుతోంది.

అనేక అంశాలపై కొనసాగుతున్న సందిగ్ధాలకు, సంక్షోభాలకు, నేతల అసంతృప్తలకు, ఆఖరి ఆశలకు అదే రోజు సమాధానం దొరుకుతుందని భావిస్తున్నారు. ఇంకా చెప్పాలంటే వైసిపి కీలక నేతల రాజకీయ భవితవ్యం కూడా తేలిపోనుంది. పట్టాలు ఇవ్వడం, పేదలను ద్దేశించి మాట్లాడటం.. అన్ని సభల్లో మాదిరి గానే విమర్శలు చేయడం.. అభ్యర్ధనలు చేయ డం.. సవాళ్లు విసరడం ఒకటైతే.. ఒంగోలులో అభ్యర్థుల గురించి ఏమి ప్రస్తావిస్తారనేదీ కీలక అంశంగా భావిస్తున్నారు. ఎందుకంటే ఒంగోలు పార్ల మెంటు, ఒంగోలు అసెంబ్లీ రెండూ ఇప్పటికీ పార్టీ వర్గాల్లో సందిగ్ధంగానే ఉన్నాయి. వీటిపై ఎలా స్పందిస్తారనేదీ చూడాలి. ప్రస్తుతం ఒంగోలులో బాలినేనిని గెలిపించాలని కోరడం వరకే పరిమితం కావాల్సి ఉంది. ఎందుకంటే ఎంపీ అభ్యర్థిపై అధికారిక ప్రకటన రాలేదు. కోఆర్డినేటర్ చెవిరెడ్డికే ఎంపీ సీటు అనే చర్చ ఉన్నప్పటికీ ఇంకా జాబితాలో రాలేదు. అందుకు కారణాలు అందరికీ తెలిసిందే.. అయితే కొన్ని కారణాల రీత్యా బాలినేని సర్దుబాటు చేసుకుని అసంతృప్తిగానే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటు న్నారు. బయట నియోజకవర్గాలకు వెళ్లినా ఆయన అదొక భావనలోనే మాట్లాడుతున్నారు. ఆయన మాటల్లో నిర్వేదం.. ఆవేదనలు.. వైరాగ్యాలు.. ఆందోళనలు కనిపిస్తు న్నాయి. ఈ క్రమంలో సిఎం జగన్ ఒంగోలు సభలో అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులపై చెప్పే మాటలు గానీ, గెలుపు కోసం ఆయన నోట వచ్చే వ్యాఖ్యాలు గానీ ఎలా ఉంటాయనేదే ▶ 2లో

ప్రమాదం జరిగిన స్థలం

బూడిదైన బతుకులు..

- కారు, ఆటో ఢీకొని.. ముగ్గురు దుర్మరణం
- ఆటోలో మంటల్లో ఇద్దరు సజీవ దహనం
- తీవ్రగాయాలతో మరో వ్యక్తి మృతి
- రూ.8 లక్షల నగదు అగ్నికి ఆహుతి

వెంకటేశ్వర్లు వెంకటరాములు, చిన్న వెంకటేశ్వర్లు (ఫైల్)

ప్రజాశక్తి-బేస్తవారిపేట

బేస్తవారిపేట మండలం, పూసలపాడు గ్రామ సమీపంలో సోమవారం అర్ధరాత్రి దాటాక జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందారు. ఎదురెదురుగా వస్తున్న కారు-ఆటో ఢీకొట్టుకోవడంతో ఆటోలో మంటలు చెలరేగాయి. ఈ మంటల్లో ఇద్దరు సజీవ దహనం కాగా.. మరో వ్యక్తి తీవ్రగాయాలతో మృత్యువాతపడ్డాడు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేస్తవారిపేట మండలం, బార్లకుంట గ్రామానికి చెందిన వరసకు అన్నదమ్ములైన చిత్తారు వెంకటేశ్వర్లు (52), చిత్తారు వెంకటరాములు(46) వ్యవసాయ పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. తమకున్న పొలంలో మిర్చి పంటను సాగు చేశారు. దిగుబడి అయిన మిర్చి పంటను సోమవారం గుంటూరు మిర్చి యార్డులో మిరపకాయలు అమ్ముకొని తిరిగి వస్తున్నారు. గుంటూరులో మిరపకాయలు అమ్ముకొని తన స్వగ్రామమైన బార్లకుంటకు తిరిగి వెళుతూ కొమరోలులో దిగారు. అక్కడ నుండి స్వగ్రామమైన బార్ల కుంట వెళ్లేందుకు వాహనాలు ఏమీ లేవు. ఆ గ్రామానికే చెందిన సిఎస్‌పురం మండలం, నల్లమడుగు గ్రామ వెల్ఫేర్ అసిస్టెంట్ బిల్లా చిన్న వెంకటేశ్వర్లు నాయుడు (22) కూడా స్వగ్రామానికి వెళ్లేందుకు అక్కడ ఉన్నాడు. వెంకటేశ్వర్లు నాయుడు మిగతా ఇద్దరు రైతులతో మాట్లాడుతూ తన బైకును బేస్తవారిపేటలో ఉంచి.. గుంటూరుకు వచ్చానని.. మనం అక్కడికి వెళ్లి మోటారు సైకిల్‌పై స్వగ్రామం వెళ్దామని కొమరోలు నుండి ఆటోలో బయలుదేరారు. బేస్తవారిపేట మండలం, పూసలపాడు సమీపానికి రాగానే ఎదురుగా వస్తున్న కారు ఆటోను వేగంగా ఢీ కొట్టింది. దీంతో కారు ముందుభాగం పూర్తిగా దెబ్బతినగా ఆటో నుజ్జునుజ్జయింది. వెంటనే ఆటో డీజిల్ ట్యాంకు పేలి.. మంటలు వ్యాపించడంతో చిత్తారు వెంకటేశ్వర్లు, చిత్తారు వెంకటరాములు ఇద్దరూ ఆ మంటల్లో కాలి.. సజీవ దహనమయ్యారు. వెంకటేశ్వర్లు నాయుడుకు రోడ్డుపై పడి తీవ్ర గాయాల య్యాయి. ఈయనను

విజయోత్సవంలో సిఐటియు నాయకులు, ఉద్యోగులు

'జోడాకులు' గుర్తుకే జై..

5లో

ఒంగోలులో మహా ధర్నాలో ఉద్యోగులు

సమస్యలు పరిష్కరించకపోతే

తగిన మూల్యం తప్పదు

8లో

బూడిదైన బతుకులు

(మొదటిపేజీ తరువాయి)

కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. ఆటోడ్రైవర్ ఖాసిం సాహెబ్‌కు కూడా తీవ్ర గాయాలు కావడంతో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ప్రమాదంలో రైతులిద్దరూ మిర్చి అమ్మగా తెచ్చిన రూ.8 లక్షల నగదు కూడా అగ్నికి ఆహుతైంది. బిల్లా వెంకటేశ్వర్లు నాయుడుకు వివాహం కాలేదు. చిత్తాలు వెంకటేశ్వర్లుకు భార్య, ఇద్దరు మగ పిల్లలు. వెంకటరాములుకు భార్య, ముగ్గురు మగ పిల్లలు ఉన్నారు. ఘటనా స్థలాన్ని కంభం సిఐ రామకోటయ్య, బేస్తవారిపేట ఎస్‌ఐ బి నరసింహారావు సందర్శించి.. కేసు నమోదు చేశారు. వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త కుందురు నాగార్జునరెడ్డి, టిడిపి మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి వేర్వేరుగా ప్రభుత్వవైద్యశాల వద్ద మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మార్కాపురం డిఎస్‌పి సుందరరావు ప్రమాద ఘటన వివరాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు.

అన్నీ సిఎం వచ్చే రోజే.?

(మొదటిపేజీ తరువాయి)

చూడాల్సి ఉంది. దాని కోసమే పార్టీ క్యాడర్ కూడా ఎదురుచూస్తోంది. బాలినేని రాజకీయంగా అనిశ్చితిలోకి వెళ్లిపోవడానికి ఒంగోలు ఎంపీ సీటు ప్రధాన కారణం. మాగుంట కోసం ఇప్పటికీ ప్రయత్నాల్లోనే ఉన్నారు. అయితే అధిష్టానం మాగుంటపై ఇప్పటికే క్లారిటీ ఇచ్చినా.. బాలినేని మాత్రం ఆంకా ఎదురుచూపుల్లోనే ఉన్నారు. ఇక మాగుంట కూడా ఆఖరు నిమిషం వరకూ వేచిచూద్దామనే ధోరణిలోనే ఉన్నారు. వైసిపి నుంచి జాబితాలో పేరు రానప్పుడే మరో పార్టీ అన్నట్లుగా ఉన్నారు. ఇంకా వైసిపి అధిష్టానం ముఖ్యంగా సిఎం జగన్ మనసు మార్చుకొని తిరిగి టిక్కెట్టు ఇస్తారేమో అనే ఆలోచనల్లోనే ఉన్నారు. దాని కోసం ఆశగానే ఉన్నారు. చివరి నిమిషం వరకూ వేచిచూసి రానప్పుడే తెలుగుదేశం అన్నట్లుగా ఉన్నా రు. మాగుంట శిబిరంలో ఇదే చర్చ నడుస్తోంది. ఇప్పటికే టిక్కెట్టు లేదని క్లియర్‌గా సంకేతాలు ఇచ్చినా జాబితాలో పేరు లేకుండా వేరేవారి పేరు వచ్చినప్పుడే నిర్ణయం తీసుకోవాలనే భావనలో ఉన్నారు. ముందే వెళ్లడం కన్నా కాదన్నాక వెళితే మంచిదనే భావనలో మాగుంట ఉన్నారు. వైసిపిలో నుంచి నెట్టేశాకే మాగుంట ప్రత్యామ్నాయం చూసుకున్నారనే చర్చకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. పార్టీ కార్య క్రమాలకూ మాగుంటను పిలవడంలేదు. చెవిరెడ్డి పాల్గొనే కార్యక్రమాలకు దూరంగానే పెట్టాలనే సంకేతాలు వచ్చాయి. రోశయ్య విగ్రహావిష్కరణకు మాత్రం నిర్వాహకుల పిలుపు మేరకు బాలినేని, మాగుంట ఇద్దరూ వెళ్లారు. ఆ రోజు మాత్రమే ఒకే వేదికపై ఉన్నారు. తర్వాత ఇద్దరూ ఎవరి కార్యక్రమాల్లో వాళ్లున్నారు. సిఎం జగన్ పాల్గొనే సభకు మాగుంటకు ఆహ్వానం ఉంటుందా? లేదా? అన్నదీ చూడాలి. సభలో సిఎం జగన్ చేసే కీలకమైన వ్యాఖ్యలే వైసిపి జిల్లా రాజకీయ భవితవ్యానికి సవాలు కానున్నాయంటున్నారు. మాగుంటపై వచ్చే నిర్ణయాన్ని బట్టే కొన్ని ఆశ్చర్యకర పరిణామాలు జరిగినా జరగొచ్చనే చర్చ సాగుతోంది. ప్రస్తుత ఆలోచన ప్రకారం మాగుంటను టిక్కెట్టు లేదని సిఎం జగన్ ఒంగోలు సభలోనే స్పష్టత ఇచ్చినా మాజీ మంత్రి బాలినేని నిర్ణయం ఎలా ఉంటుందనే దానిపైనా తర్జనభర్జన కొనసాగుతోంది. నిన్నామొన్నటి వరకూ మాజీ మంత్రి బాలినేని పేదలకు ఇళ్లపట్టాలు ఇచ్చాక తాను పోటీ చేయకుండా మౌనంగా ఉంటానంటూ ఆయన అనుచరులకు చెబుతున్నారు. ఇందులో ఏమిదాగి ఉందనేదీ అంతుచిక్కని వ్యవహారంగా మారింది. ప్రస్తుతానికి బాలినేని కోఆర్డినేటర్ చెవిరెడ్డితో కలిసి జతకట్టినా ఆఖరు వరకూ సాగుతుందా? లేదా? అనే దానిపైనా పార్టీలో అనుమానాలు, సందిగ్ధాలు కొనసాగుతున్నాయి. ఏదేమైనా ఈ అస్పష్టతలకు సిఎం జగన్ వచ్చే రోజునే తెరపడుతుందనే చర్చ సాగుతోంది.

శనగ పంట కోత ప్రయోగాలు

ప్రజాశక్తి-అర్ధవీడు

మండలంలోని నాగులవరం, కాకర్ల గ్రామాలలో శనగ పంటలో పంట కోత ప్రయోగాలను మండల వ్యవసాయ అధికారి ఎస్కే మహమ్మద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్థ గణాంక శాఖ వారు పంపిన ర్యాండం నెంబర్స్ ఆధారంగా నాలుగు సర్వే నెంబర్లు ఎంపిక చేసుకొని వాటిలో పంటకోత ప్రయోగాలు నిర్వహించి దిగుబడులు అంచనా వేసి పంపుతామని తెలిపారు. నాలుగు సర్వే నెంబర్లలో వరుసగా 153 కేజీలు, 34 కేజీలు, 149 కేజీలు, 131 కేజీలు ఎకరానికి దిగుబడులు రికార్డు అయ్యాయని తెలిపారు. సరాసరి గ్రామాలలో వర్షాభావ పరిస్థితుల వలన దిగుబడి పూర్తిగా తగ్గిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బజాజ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి వజ్రమ్మ, విఏఏ రమాదేవి, రైతులు మహేష్, రామ్‌రెడ్డి, కృష్ణారెడ్డి ఆయా గ్రామ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **PATTI BADARI TIRU NARAYAN** (Old Name), S/o. **Patti Venkateswarlu** (Late), resident at Door No.14-1-41,Ganta Palem, Opp. Thyagaraja Mandiram, Ongole, Prakasam Dist, Andhra Pradesh - 523001. Have changed my name from **PATTI BADARI TIRUNARAYAN**, (Old Name) **to PATTI BADARI TIRUNARAYA** (New Name) for all further purpose, vide affidavit was before public notary dated 13-02-2024.

In the Court of the Prl Senior Civil Judge at Bapatla
IA 353/2021 OS 201 / 2007

Between:
Kurra Venkata Ratnam, W/o Srinivasa Rao, 41 years, House wife R/o. Chillaragolapalem Village, Bapatla (Md) .... Petitioner / Plaintiff
Vs
Aricharla alias Yandluri Nirmala Grace (Died),
R5 Yandluri Ravianth, D/o Late Aricharla alias Yandluri Nirmala Grace, 34 years, D.No. 4-3-4, A.B.M. Compound, Baptla Town.
R6 Yandluri Samatha, D/o Late Aricharla alias Yandluri Nirmala Grace, 40 Years, House Wife, R/o D.No. 4-3-4, A.B.M. Compound, Bapatla Town.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది చనిపోయినందున వారసులను చేర్పించమని కోరుచూ **IA 353/2021** పిటీషను దాఖలు చేయగా అందు **5, 6** రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్ని పర్యాయములు పంపినను తీసుకొనక కాల యాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ యొక్క నోటీసు నిమిత్తం ది.21-3-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజున మీరు గాని మీ తరుపు ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు ఎదుట ఉదయం 10.30 గంటలకు హాజరు కావలసియున్నది. లేని పక్షంలో మీ పరోక్షమున తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియజేయడం అయినది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా : 21-3-2024

నంబూరి నరసింహారావు, పిటీషనరు తరుపు అడ్వకేట్
సాయిబాబా గుడి ఎదురుగా, ఆర్.టి.సి.బస్‌స్టాండ్, బాపట్ల-522101 గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S No : 102/2021

మేడగం వెంకట కృష్ణారెడ్డి ....వాది
మరియు
పూజల వెంకటేశ్వర్లు .... ప్రతివాది

To
ప్రతివాది
పూజల వెంకటేశ్వర్లు, తండ్రి రాములు బేస్తవారిపేట గ్రామం, మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో శ్రీయుత కోర్టు వారు అనేక పర్యాయములు నోటీసులు పంపినను తీసుకోనందున మీకు నోటీసులు జారీ చేయు నిమిత్తం తేది 26-02-2024 వాయిదా వేసి మీకు నోటీసును పేపరు ప్రకటన ద్వారా తెలియ పరచవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చివున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదీన ఉదయం 10:30 నిమిషములకు పై తెలిపిన కోర్టులో స్వయంగా గాని లేదా ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలియ పరచుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
యర్రమోతు రమేష్ బాబు
న్యాయవాది, అద్దంకి, బాపట్ల జిల్లా,
Cell : 9966046270

ఒంగోలు 3 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 544/2020

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సుజాతనగర్ బ్రాంచ్ ఒంగోలు .... వాది
వర్సెస్
పల్లప్రోలు సుధాకర్ రెడ్డి ..... ప్రతివాది

To
పల్లప్రోలు సుధాకర్ రెడ్డి,
S/o సీతారామి రెడ్డి,
R/o వడ్డెవానికుంట, గాంధీ పబ్లిక్ స్కూల్ దగ్గర,
మంగమూరు రోడ్డు, ఒంగోలు అనువారికీ

వాది పై నెంబర్ న దావా పరిహారములు రాబట్టు కొను నిమిత్తం పై నెంబర్ న దావా చేయగా మీకు నోటిసు నిమిత్తం తేది : 26-02-2024 న ఉదయం 10. 30 నిమిషాలకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపు కొనని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఒంగోలు
19-02-2024

ఇట్లు
ముదివర్తి రాఘవరావు
పెళ్ళూరి వసుంధర
అడ్వకేట్స్, ఒంగోలు
ప్రకాశం జిల్లా

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఐ.పి.28/2023

ముద్దసాటి శ్రీనివాసులు .... పిటీషనరు
వర్సెస్
భీమవరం విష్ణుమూర్తి, వగైరాలు ...... రెస్పాండెంట్లు

టు,
ఆర్8) కదమ బ్రహ్మయ్య, తండ్రి: దేవయ్య, వయసు: 40 సం||, హిందూ కల్టివేషన్. నివాసం: వాగుమడుగు గ్రామం, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.
ఆర్9) కాలే పెద్ద నారాయణ, తండ్రి: వెంకయ్య, వయసు: 55 సం||, హిందూ కల్టివేషన్. నివాసం: వాగుమడుగు గ్రామం, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు ఇన్సాల్వెంట్‌గా డిక్లెయిర్ చేయమని కోరుతూ పై కోర్టులో పై నెంబరు డెబ్‌టార్ ఐ.పి.ని దాఖలు చేసినందున, ఇందు విషయమై మీకు పలు పర్యాయములు ఐ.పి. నోటీసులు పంపగా అవి ముట్టని కారణము చేత, ఈ పేపరు నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 29-02-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 29-02-2024

మార్కాపురం **అరవపల్లి శ్రీనివాసరావు**
అడ్వకేట్, మార్కాపురం

మహారాజశ్రీ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : ఒంగోలు

OS No. 225/2023

Between
కెనరా బ్యాంక్, యస్.యం.ఇ. బ్రాంచి ఒంగోలు, రెప్రజెంటెడ్ బై బ్రాంచి మెనెజర్ .... వాది
మరియు
M/s. అమరావతి టెక్నికల్ సర్వీసెస్, రెప్రజెంటెడ్ బై ప్రొప్రైటర్ మరియు మరొకరు ....ప్రతివాదులు

To
1) 1వ ప్రతివాది.
M/s. అమరావతి టెక్నికల్ సర్వీసెస్, రెప్రజెంటెడ్ బై ప్రొప్రైటర్ కసునూరి అక్బర్, తండ్రి నాగూర్, డోరు నెం. 7-265-బి, 3వ లైన్, సుజాత నగర్, ఒంగోలు, ప్రస్తుత నివాసం డోరు నెం.5-1083, దర్శి, ప్రకాశం జిల్లా.
2) 2వ ప్రతివాది.
అరిగెల రామమోహన్:
తండ్రి కాశయ్య, డోరు నెం. 4-639/ఏ, పొదిలి రోడ్డు, సాయిబాబా గుడి దగ్గర, దర్శి, ప్రకాశం జిల్లా.

వాది బ్యాంకు వారి వద్ద ప్రతి వాదులైన మీరు తీసుకొన్న లోను తాలూకా నిలువ బాకీ వసూలు నిమిత్తం మీ పై దావా వేయగా 1 మరియు 2వ ప్రతి వాదులు అయిన మీరు కోర్టు ద్వారా పంపిన నోటీసులు తీసుకోనందున మీకు నోటీసులు జారీ చేయు నిమిత్తం తేది: 05-03-2024కి వాయిదా వేసి మీకు నోటీసు పత్రిక ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.కావున మీరు పై తెలిపిన వాయిదా తేదిన ఉదయం గం. 10.30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో స్వయముగా గాని ప్లీడరు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణను తెలియపరచవలసినది. లేని యెడల మీ పరోక్షమున దావాను విచారించి తీర్మానించబడను.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఒంగోలు
వాయిదా తేది : 20-02-2024 ఇట్లు
C.బాలవర్ధి రాజు
వాది తరపు న్యాయవాది,
భాగ్యనగర్ 2 వ లైన్,
ఒంగోలు.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:25/2023

నెలకుర్తి రాజేశ్వరి, భర్త: వెంకటరమణ, 46 సం||, హిందూ, గృహిణి, నివాసం : డోర్ నెం: 2-49/ఎ, బ్రహ్మంగారి వీధి, కొమరోలు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా .... వాది
వర్సెస్
అయ్యప్పరాజు రాజేంద్రకుమార్, మరియు ఆరుగురు ఇతరులు ....ప్రతివాదులు

టు,
1వ ప్రతివాది
అయ్యపరాజు రాజేంద్రకుమార్, తండ్రి: లేట్ చలపతిరావు, 46 సం||, హిందూ, వ్యాపారం, నివాసం: కొమరోలు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల దావాను పై కోర్టునందు ప్రతివాదులు పైన వాది దావా షెడ్యూల్ ఆస్తిని గూర్తి స్పెసిఫిక్ ఫర్ఫార్మెన్స్ ఆఫ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ డేటెడ్ 15-02-2022 కోరుతూ మరియు నీవు ఇతరుల పేరున అనగా (ప్రతివాదులు 2 నుండి 7లకు) తేదీ: 05-01-2023న అక్రమంగా రిజిష్టర్ దస్తావేజులు వ్రాసి ఇచ్చినందున సదరు రిజిష్టర్ దస్తావేజులు రద్దుపరచమని కోరుతూ దావా షెడ్యూల్ ఆస్తిని అన్యాక్రాంతము చేయకుండా దావా దాఖలు చేసి అనేక పర్యాయములు నీకు అనేకమార్లు సమన్లు పంపినప్పటికీ నీవు తీసుకొనకుండా కావాలని బుద్ధి పూర్వంగా ఉపేక్షించినందున కోర్టు వారు పేపరు ద్వారా నోటీసు జారీ చేసినందున నీకు తెలియపరచ డమైనది. కావున పై కోర్టు వారి ఎదుట తేదీ: 29-02-2024 ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలియపరచుకోగలవు. లేనియెడల నీ పరోక్షమందు కేసు విచారించి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 29-02-2024

శ్రీ.కె.శ్రీనివాస్
శ్రీమతి కె.విజయలక్ష్మి
అడ్వకేట్స్, మార్కాపురం.
సెల్: 6303654394.

JOINT COLLECTOR & CHAIRMAN
District Purchase Committee, Bapatla District

Tender Notice

Rc.No. 182/2024-D3 **Dated: 20-02-2024**

Invitation of Sealed Quotations through the District Purchase Committee, Bapatla District for procurement of material which requires on polling day Need to be supplied to Collector's office, Bapatla for 6 Assembly Constituencies of Bapatla District. The following material has to be procured at district level in Bapatla District

S1 No	Itemes	Quantity for PS as per the IRO hand Book-2023
1	Plastic Box and containing items	
	a)Stamp Pad (Purple)	1 No.
	b)Ordinary pencilc	1 No.
	c)Ball pen (three blue, one red and one silver white)	5 No.s
	d) Blank paper	8 sheets
	e)Small stapler & Pins	1 No.
	f)Sealing wax	6 sheets
	g) Gum paste	1 No.
	h) Blade	1 No.
	i) Candie sticks	4 No.s
	j)Thin twine thread	20 meters
	k)Metal rule	1 No.
	l)Carbon Paper	3 No.s
	m) Cloth or rag for removing of etc..	2 No.s
	n) Packing paper sheets	3 No.s
	o) Cup/empty tin/Flastic box for holding indelible ink bottle	1 No.s
	p) Drawing pins	24 pieces
	q) Rubber bands	20 No.s
	r) Transparent Adhesive tape	1 No.

The above material is required as one kit and total 2000 kits in no, are required for supply to 6 Assembly Constituencies having 1510 polling stations.

Interested vendors are requested to submit sealed quotations in the name of the Joint collector & chairman, District Purchase Committee, Bapatla District by 05.03.2024 in sealed tender box available at Administrative Officer Room, Collector's Office, Bapatla.

The Sealed quotations will be opened on 06-03-2024 at 4.00 PM.at Spandana Hall Collectorate

Further details can be obtained from the Administrative Officer, Collector's office, Bapatla **Contact No.8712655905.**

Joint Collector, Bapatla.

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని..

- వ్యక్తి దారుణ హత్య
- అడ్డుకున్న కుమారుడిపై దాడి

హత్యకు గురైన వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మహిళతో వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉండాడని ఆమె భర్తను ఓ వ్యక్తి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన మండల పరిధిలోని నికరంపల్లిలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన మీనుగ వెంకటేశ్వర్లు (35) భార్య తిరుపతమ్మతో అదే గ్రామానికి చెందిన మారంరెడ్డి కాశి శివరామిరెడ్డికి గత కొంతకాలంగా వివాహేతర పెటుకుట్టుకున్నాడు. ఈ విషయం గురించి తెలియడంతో వెంకటేశ్వర్లు పద్ధతి మార్చుకోవాలని తన భార్యను హెచ్చరించారు. అయినప్పటికీ తిరుపతమ్మ ప్రవర్తలో ఎలాంటి మార్పు రాలేదు. వెంకటేశ్వర్లు ఈ విషయం గురించి గ్రామపెద్దల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామపెద్దలు పంచాయతీ పెట్టి వారిద్దరినీ మందలించారు. ఈ నేపథ్యంలో తిరుపతమ్మ కొంత కాలంగా కాశి శివరామిరెడ్డికి దూరమైనట్లుగా నటిస్తూ కాలం వెళ్లదీస్తుంది. దీంతో వెంకటేశ్వర్లు తన భార్యకు మంచి మాటలు చెబుతూ తన దారిలోకి తెచ్చుకొనేందుకు ప్రయత్నిస్తున్నాడు. తిరుపతమ్మను తాను కలవకుండా భర్త వెంకటేశ్వర్లు అడ్డుపడుతున్నాడని ఆగ్రహించిన కాశి శివరామిరెడ్డి అతన్ని ఎలాగైనా హత మార్చాలని పథకం పన్నాడు. అందులో భాగంగా వెంకటేశ్వర్లు సోమవారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో కాశి శివరామిడ్డి వారి ఇంట్లోకి చొరబడ్డాడు. వెంకటేశ్వర్లుపై గొడ్డలితో విచక్షణా రహితంగా దాడి చేశాడు. అదేసమయంలో వెంకటేశ్వర్లు కుమారుడు తన తండ్రిని చంపవద్దని రామిరెడ్డి కాళ్లు పట్టుకొని వేడుకున్నాడు. అయినప్పటికీ రామిరెడ్డి చిన్నారిని కొట్టి బయటికి నెట్టేశాడు. వెంకటేశ్వర్లుపై గొడ్డలితో బలంగా కొట్టాడు. అడ్డుకోబోయిన తిరుపతమ్మను చెయిపై కూడా గొడ్డలితో నరికాడు. తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతిచెందాడు. బాధితుల అరుపులు, కేకలు విన్న స్థానికులు అక్కడికి వెళ్లే సరికి శివరామిరెడ్డి పరారీ అయ్యాడు. రక్తపు మడుగులో పడి ఉన్న తిరుపతమ్మను ఆటోలో ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతానికి తరలించారు. వ్యక్తి హత్య గురించి సమాచారం అందుకున్న మార్కాపురం డిఎస్‌పి బాలసుందర్రావు, సిఐ ఆవుల వెంకటేశ్వర్లు, గ్రామీణ ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. చుట్టుపక్కల వారిని విచారించి వెంకటేశ్వర్లు హత్యకు వివాహేతర సంబంధమే కారణంగా ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. మృతుడి బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

శ్రీనివాసరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

హాస్పిటల్‌లో హత్యాయత్నం

- తెలుగురైతు అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై దాడి..
- ఆర్థిక లావాదేవీలే కారణం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై ఒంగోలు నగరంలోని జిమ్స్ హాస్పటల్‌లో మంగళవారం సాయంత్రం హత్యాయత్నం జరిగింది. ఈ ఘటన రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. బాధితుడి కథనం ప్రకారం.. జిమ్స్ హాస్పిటల్ యజమాని డాక్టర్ రామచంద్రారెడ్డి, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి పలు వ్యాపారాల్లో భాగస్వాములు. ఇటీవల వీరి మధ్య ఆర్థిక లావాదేవీల విషయంపై వివాదాలు తలెత్తాయి. ఈ విషయాలపై తలెత్తిన వివాదాలపై మాట్లాడేందుకు శ్రీనివాసరెడ్డి హాస్పిటల్‌కు వెళ్లారు. డాక్టర్ రామచంద్రారెడ్డికి, శ్రీనివాసరెడ్డికి మాటా మాటా పెరిగింది. ఇద్దరి మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఆవేశంతో డాక్టర్ రామచంద్రారెడ్డి తనను రాడ్‌తో కొట్టినట్లు శ్రీనివాసరెడ్డి చెబుతున్నారు. ఆసుపత్రిలో ఉన్న కొందరు వ్యక్తులు కూడా దాడి చేశారంటున్నారు. శ్రీనివాసరెడ్డి శరీమంతా రక్తంతో తడిచిపోయింది. వెంటనే శ్రీనివాసరెడ్డిని సంఘమిత్ర ఆసుపత్రికి తరలించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్ ఆసుపత్రికి వెళ్లి గాయపడ్డ శ్రీనివాసరెడ్డిని పరామర్శించారు. ఘటనకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

22న సచివాలయ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి- కనిగిరి

ఈనెల 22న రాష్ట్ర సచివాలయ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని పిసిసి సభ్యుడు పిల్లి వెంకటేశ్వర రెడ్డి కోరారు. సిఎం జగన్ 2019లో ఎన్నికల హామీగా ప్రతి సంవత్సరం జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేశారని విమర్శించారు. కేంద్రం 40,000 టీచర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు చెబుతుందన్నారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలుగా పట్టించుకోలేదన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేవలం 6100 పోస్టులతో దగా డిఎస్‌సిని విడుదల చేసిందన్నారు. మెగా డిఎస్‌సి ప్రకటించాలని కోరుతూ నిరుద్యోగ యువతకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్. షర్మిల నాయకత్వంలో రాష్ట్ర సచివాలయ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌సి అభ్యర్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

వారధులు.. సారధులు.. వాలంటీర్లే..

ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ప్రజాశక్తి-మార్కాపురం

వాలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అన్నా

ప్రభుత్వానికి... ప్రజలకు వారధులు... సారధులు... వాలంటీర్లేనని వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి , గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు తెలిపారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమం స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లను సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. వాలంటీర్ల సేవలతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని తప్పిందన్నారు. అర్హత కలిగిన వారి ఇళ్లకు పథకాలు చేరడంలో వాలంటీర్లు కీలంగా వ్యవహరిస్తున్నారని, ప్రజలకు మరింత సేవలు అందించేందుకు అంకిత భావంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్అలిబేగ్, ఎంపిడిఒ టి.చందన తదితరులు పాల్గొన్నారు.

కలసికట్టుగా పనిచేయాలి : గఫార్

ప్రజాశక్తి -కనిగిరి

మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ గఫార్

కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ గెలుపు కోసం నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలని మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని వైసిపి నాయకులు, కౌన్సిలర్లతో బుధవారం నిర్వహిస్తున్న వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల పరిచయ కార్యక్రమంలో మంగళ వారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గఫార్ మాట్లాడుతూ దద్దాల పరిచయ కార్యక్రమానికి ప్రతి కుటుంబాన్ని ఆహ్వానిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు, వైసిపి మహిళా రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సుజాత రెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు పిచ్చిరెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, బీసీ నాయకుడు చెంచులు,మహిళా నాయకులు భారతి, నాగుర్ బి, నాగమణి పాల్గొన్నారు.

దద్దాల పరిచయ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

కనిగిరిలోని పవిత్ర ఫంక్షన్ హాల్‌లో వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమం బుధవారం నిర్వహిస్తున్నట్లు వైసిపి కనిగిరి నియోజకవర్గ నాయకుడు మూలె గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - పంగులూరు

కారును ఓవర్ టేక్ చేయబోయి బైకు బోల్తా కొట్టిన ఘటన ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని అలలపాడు శివశక్తి వే బ్రిడ్జి వద్ద మంగళవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం...మార్టూరుకు చెందిన గుంజి వీరనారాయణ కారులో అలవలపాడు వైపు నుంచి మార్టూరు వైపు వెళుతున్నాడు. అదే సమయంలో అలవలపాడు గ్రామానికి చెందిన దుడ్డు భాస్కర్ బైకుపై వెళ్తున్నాడు. కారు బైక్ కు దారి ఇవ్వలేదు. ఈ క్రమంలో భాస్కర్ కారును ఓవర్ టేక్ చేస్తుండగా బైకు కారుకు తగిలింది.బైకు బోల్తా కొట్టడంతో భాస్కర్‌కు గాయలయ్యాయి. క్షతగాత్రుడిని హైవే అంబులెన్స్ అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రేణింగవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మెడికల్ కిట్లు అందజేస్తున్న సర్పంచి

ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

ప్రజాశక్తి-సిఎస్‌పురం

పేద ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని కోయిలంపాడు సర్పంచి షేక్ ఖాదర్‌బి బుజ్జి తెలిపారు. కోవిలంపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆర్యోగ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి మురళి, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యాగ్నిక్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో డాక్టర్ ఖాదర్ రసూల్, డాక్టర్ లక్ష్మి కళ్యాణి, స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య సేవలు అందించారు. ఎస్ కవిత కంటి పరీక్షలు చేశారు. మొత్తం 309 మందికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాసరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, ఆరోగ్య మిత్ర మందగిరి చంద్రశేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు, మంత్రం నాయక్, చింతల ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సత్యనారాయణ రెడ్డి, మలేరియా అధికారి ఇశ్రాయేలు, హెల్త్ సూపర్ వైజర్ రాఘవేంద్రరావు, దోర్నాల సచివాలయ సిబ్బంది, సచివాలయం ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు : మద్దిపాడు మండలం ఇనమనమెల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్ద కొత్తపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు 403 మంది రోగులకు వైద్య సేవలు అందించారు.అనంతరం మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ టి. సుగుణమ్మ, ఇనమనమెల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జగదీష్ బాబు, స్పెషలిస్ట్ డాక్టర్, సాధారణ వైద్య నిపుణులు బి. రామాంజనేయులు ,కంటి వైద్య నిపుణులు డాక్టర్ పి.మహిత, మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ఆనందం మోహన్, డాక్టర్ శ్రవణ్ కుమార్, వైద్య సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దిపాడులో వైద్యశిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

జగన్‌తోనే జనం : హనిమిరెడ్డి

ప్రజాశక్తి - అద్దంకి

వైసిపిలో నాయకులు మారినప్పటికీ జగన్‌తోనే జనం ఉన్నారని వైసిపి ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇద్దరు నేతలు వల్ల పార్టీలోని నిజమైన కార్యకర్తలు, నాయకులు పార్టీకి దూరమయ్యారని ప్రచారం జరిగిందని అన్నారు. గడిచిన రెండు నెలల్లో తాను బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి బయటకు రాని వ్యక్తులందరూ గ్రామాల్లో సాదరంగా స్వాగతించి వెన్నుదన్నుగా ఉంటున్నారని అన్నారు. అది జగన్మోహన్ రెడ్డి తనకిచ్చిన అపూర్వ అవకాశమని అన్నారు. బాచిన చెంచు గరటయ్య కృష్ణ చైతన్య పార్టీలో ఉన్నప్పుడు ఐదు శాతం మంది దూరంగా ఉన్నారని, తండ్రి, కొడుకులు పార్టీని వదిలిన తర్వాత మరో 10 శాతం పార్టీలో చేరారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి నిర్వహించే సర్వేల ప్రకారం అనుకూలంగా లేకపోతే ఎవరినైనా మారుస్తారని అన్నారు. అందుకు తానేమీ అతీతం కాదని అన్నారు. కానీ తనకు అలాంటి పరిస్థితి లేదని అన్నారు. కరణం బలరామకృష్ణమూర్తి అంటే అద్దంకిలో ఒక బ్రాండ్ అని అన్నారు. గత రెండు రోజులుగా నియోజవర్గంలోని ఆయన పర్యటనకు ప్రజలు

సమావేశంలో మాట్లాడుతున్న చిన్న హనిమిరెడ్డి

పూనకం వచ్చినట్లుగా ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని అన్నారు. బలరాం ఎప్పుడో నియోజకవర్గంలో పర్యటించాల్సి ఉన్నప్పటికీ ఆయన కుమారుడు వెంకటేష్‌కు జరిగిన ప్రమాదం కారణంగా చీరాలలో ఎక్కువ సమయం కేటాయించాల్సి వచ్చిందని అన్నారు. రాబోయే కాలంలో ఆయన ఎక్కువ సమయం కేటాయిస్తారని తెలిపారు. తనకు కూడా అద్దంకి చాలా అనుకూలంగా ఉందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి విజయం సాధించి తీరుతుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాయల మరాఠీ అని అన్నారు. లేనిపోని అపోహలను సృష్టించి వ్యతిరేక ప్రచారం నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యేనుద్దేశించి అన్నారు. ప్రస్తుతం ఇసుక, మట్టి, బియ్యం వంటి మాఫియాలకు చోటు లేకుండా పనిచేశానని అన్నారు. మంచి పేరు తెచ్చుకోవాలని ప్రయత్నంలో తాను వచ్చానని అన్నారు. వ్యాపారం చేసుకుని ఆర్థికంగా లాభాలు పొందాలనే ఉద్దేశం తనకు లేదని అన్నారు. తాను తెలిసి తప్పు చేయనని, తెలియకుండా ఏదైనా జరిగితే సరిదిద్దుకొనే మనస్తత్వం ఉందన్నారు. పలువురు విలేకరుల ప్రశ్నలకు స్పందిస్తూ అద్దంకి పట్టణంలో ఉన్న టిట్కో ఇళ్ల గురించి త్వరలో శుభవార్త వింటారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గెలిచి రాబోయే ఐదేళ్ల కాలంలో ఇంజనీరింగ్ కాలేజీ, వంద పడకల ఆసుపత్రి, ముంపు గ్రామాల ప్రజలకు నివేశన స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. బల్లికురవ, సంతమాగులూరు మండలాల్లోని సహజ వనరుల ద్వారా వచ్చే సెస్‌తో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో అద్దంకి నుండి వైసిపి తరఫున కరణం బలరాం పోటీ చేస్తారని ప్రచారం జరుగుతున్న విషయాన్ని విలేకరులు ఆయన దృష్టికి తీసుకురాగా పార్టీ అధిష్టానం బలరాంకు అవకాశం ఇస్తే మంచిదేనని అన్నారు. కచ్చితంగా స్వాగతిస్తానని సమాధానం ఇచ్చారు. రాష్ట్ర కేంద్రం నుండి మీడియా ప్రతినిధులకు పంపిన కానుకలను పంపిణీ చేయగా కొంతమంది విలేకరులు తీసుకోకుండానే వెనుతిరిగారు.

గోపాలరావును అభినందిస్తున్న వనమ రామకృష్ణ

గోపాలరావుకు జాతీయ అవార్డు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో అధ్యాపకుడు టి గోపాలరావు జాతీయ స్థాయి అవార్డు సాధించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఇటీవల ఆయనకు ఎకెఎస్ ఎడ్యుకేషన్ సంస్థ బహూకరించింది. అవార్డు సాధించిన సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు, మెకానికల్ హెచ్ఒడి సిహెచ్ లక్ష్మీతులసి అభినందించారు.

విస్తృతంగా తెలుగుదేశం పార్టీ నాయకుల ప్రచారం

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

టిడిపి నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఇప్పటికే ప్రచారం నిర్వహించగా మిగిలిన గ్రామాల్లో కూడా విస్తృతంగా కార్యకర్తలు తిరుగుతూ టిడిపిని ఆదరించాలని కోరుతున్నారు. బాబు షురిటీ, భవిష్యత్తు గ్యారంటీ వివరిస్తూ తాము చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించిన వివరిస్తున్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పుష్పదపు కుమారస్వామి, మాజీ సర్పంచ్ తుళ్లూరి శివ వెంకట రామారావు, పిట్టు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వైద్య సేవలు అందిస్తున్న రైట్ హాస్పిటల్స్ వైద్యులు

ఉచిత వైద్యశిబిరంలో పరీక్షలు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక రైట్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఈపురుపాలెం శ్రీలక్ష్మీ పద్మనాభ స్వామి ఆలయంలో గ్రామైక్య మహిళా పొదుపు సంఘం సహకారంతో ఉచిత వైద్యశిబిరం మంగళవారం నిర్వహించారు. గ్రామైక్య సంఘానికి చెందిన 90మంది సభ్యులు పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో క్రిటికల్ కేర్ మేనేజ్‌మెంట్ డాక్టర్ నాగూర్ బాబు, షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ ప్రశాంత్ బిపి, షుగర్, గుండె దడ, ఆయాసం, గ్యాస్ ట్రబుల్‌కు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జడ్పిటిసి ఆకురాతి పద్మిని, మహిళా సంఘం విఒఎ గంజి జ్ఞాన ప్రసూన, హాస్పిటల్ సిబ్బంది జాబిల్లి, రాణి, సాయి పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'అన్నా క్యాంటీన్'

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ మంగళవారం 469వ రోజుకుచేరింది. దివంగత సిరిగిరి వెంకటేశ్వర్ల జ్ఞాపకార్థం వారి కుటుంబం సభ్యులు సిరిగిరి పరమేశ్వరరావు, మణి (యుఎస్ఎ) సహకారంతో 350 మంది పేదలకు అన్న దానంచేశారు. అన్న క్యాంటీన్ నిర్వహణకు సహకరిస్తున్న దాతలకు నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదానం చేస్తున్న దాతలు

అధికారి లేకపోవడంపై ఆగ్రహం

ప్రజాశక్తి - వేటపాలెం

మూడు సార్లు కబురు చేసిన సీనియర్ అసిస్టెంట్ అందుబాటులో లేకపోవడంపై ఎంపిడిఒ సిహెచ్ రూతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక బండ్ల ఆదెమ్మ ప్రాథమిక వైద్యశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాల సిబ్బందితో మాట్లాడారు. మూడుసార్లు రమ్మని కబురు చేసిన సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రాలేదు ఎందుకని ప్రశ్నించారు. యుడిసి శ్రీనివాస్ తాళాలు వేసి ఉండటంపై ప్రశ్నించారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి వచ్చినప్పుడు కూడా తాళాలు వేసి ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్టర్ పుస్తకాన్ని పరిశీలించి రెండు రోజులు రిజిస్టర్లో సంతకాలు చేయకుండా విధులకు హాజరైనట్లు సిబ్బంది చెప్పడంతో ఇదేమి పనని అసహనం వ్యక్తం చేశారు. ఆఫీస్ సభార్డినేట్ రూపేష్ సంతకాలు చేయనట్లు గుర్తించారు. ఈనెల 15న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అకస్మికంగా హాస్పటల్లోనూ విజిట్ చేశారన్నారు. ఆ సందర్భంలో హాస్పటల్ ప్రాంగణంలో మొక్కలు నాటించి జాగ్రత్తగా

హాస్పటల్లో ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిడిఒ రూతమ్మ

కాపాడాలని, హాస్పటల్లో డెలివరీ రూమును ఆధునికరించాలని, తనకు సూచించినట్లు చెప్పారు. ఈ విషయంపై మాట్లాడేందుకు మూడుసార్లు వైద్య సిబ్బందికి కబురు చేస్తే యుడిసితో మాట్లాడాల్సిందిగా సూచించారని అన్నారు. తాను కబురు చేసినా రాకపోవడంతో తానే ఆస్పత్రికి వెళ్లి నట్లు చెప్పారు. హాస్పటల్ నందు మందులు, ఫర్నిచర్ చిందరవందరగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కె బాలరాజును ఓపిల గురించి అడిగి తెలుసుకున్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపున్న నాయకులు

ఓటుతో బుద్ధి చెప్పాలి

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ముక్కోణం పార్క్ సెంటర్లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద క్రిస్టియన్ కోఆర్డినేషన్ కౌన్సిల్, బిఎస్‌పి, కిసాన్ సంఘటన్ ఆధ్వర్యంలో తెలంగాణాలో చర్చలపై జరిగిన దాడులను ఖండిస్తూ నిరసన ప్రదర్శన మంగళవారం నిర్వహించారు. మార్క్, సయ్యద్ బాబు, షరీఫ్, జగన్మోహన్, దానియేల్, దుడ్డు భాస్కరరావు మాట్లాడుతూ తెలంగాణాలో బిజెపి అనుబంధ సంస్థలైన ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు చర్చిపై దాడి చేసి తగులబెట్టారని అన్నారు. ఒకరిని దారుణంగా హతమార్చారని అన్నారు. భారతదేశం నా మాతృభూమని చెప్పే మతోన్మాద శక్తులు దేశవ్యాప్తంగా దళితులు, ముస్లిం మైనార్టీలపై దాడులు చేయడం, చర్చిలు, మసీదులపై దాడులు చేయడం పరిపాటిగా మారిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మతోన్మాద పార్టీలను, వాటితో జతకట్టే ప్రాంతీయ పార్టీలను ఓటుతో తరిమికొట్టాలని కోరారు.

ఉత్తమ వాలంటీర్లకు వందనం

ప్రజాశక్తి - భట్టిప్రోలు (అమర్తలూరు)

అమర్తలూరులో వాలంటీర్లకు వందనం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వైసిపి ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు వాలంటీర్లకు జ్ఞాపికలు, ధ్రువీకరణ పత్రాలు, గుర్తింపు కార్డులు అందజేశారు. గుంటూరు జిల్లా పిరంగిపురంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వాలంటీర్లకు వందనం ద్వారా వివిధ రకాల సేవా అవార్డులు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 9మందికి ఫిరంగి పురంలో సేవరత్న పురస్కారాలు లభించగా వారిలో అమర్తలూరు మండలం యలవర్రు గ్రామానికి చెందిన మంద రేణుకమ్మ ఉన్నట్లు తెలిపారు. ఆమెను అశోక్ బాబు

వాలంటీర్‌కు గుర్తింపు కార్డు అందజేస్తున్న అశోక్ బాబు

అభినందించారు. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో వాలంటీర్లకు వందనం 21న నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న జడ్జి ఎం సుధా

మంచి స్పర్శపై అవగాహన

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థినిలు అందరూ మంచి స్పర్శ, చెడు స్పర్శపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం సుధా అన్నారు. సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు విజ్ఞాన సదస్సు మంగళవారం నిర్వహించారు. సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి ఎం సుధా మాట్లాడారు. స్పర్శతోపాటు పోక్సో యాక్ట్, బాల కార్మిక నిరోధక చట్టం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. తెలిసినవాళ్లు, ఇరుగు, పొరుగు వాళ్లతోనూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి రమేష్ బాబు, అడ్వకేట్లు జికె ఈశ్వర్‌రెడ్డి, తన్నీరు సురేష్, పిఎల్‌వి ఎస్‌డి మతీన్, హాస్టల్ వార్డెన్లు విజయలక్ష్మి, కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

ప్రజాశక్తి - నగరం

మండలంలోని తాడివాక రైతులకు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు సహాయ సహకారాలతో వ్యవసాయ అవసరాల కోసం రూ.24లక్షలతో నిర్మించిన త్రీఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లను ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అని అన్నారు. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. విద్యుత్ లైన్ ఏర్పాటు చేసినందుకు రాజ్యసభ సభ్యులు మోపిదేవికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నూతన ట్రాన్స్‌ఫార్మర్‌తో లో ఓల్టేజి సమస్య తీరుతుందని అన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభిస్తున్న ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య

విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కరెంటు కోసం ఎదురు చూసే పరిస్థితి ఉండదని అన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎఇ పి సాయిబాబు, లైన్ మెన్ శ్యామ్, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
బుధవారం 21 ఫిబ్రవరి 2024

వైసిపిలో చేరిన వారికి కండువా కప్పుతున్న బాలినేని

నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నా: బాలినేని

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, అందులో భాగంగా గడిచిన నాలుగున్నరేళ్లలో నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రాబోయే రోజుల్లో మరిన్నీ అభివృద్ధి కార్యక్రమాలను చేస్తామని స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక 32, 34డివిజన్‌లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనులు, ప్రారంభోత్సవాలకు ఆయన శ్రీకారం చుట్టారు. బాలినేని మాట్లాడుతూ 32వ డివిజన్‌లో కార్పొరేట్ తాడి కృష్ణలత, 34వ డివిజన్‌లో డిప్యూటి మేయర్ వెలనాటి మాధవరావు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని చెప్పారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్లు వెలనాటి మాధవరావు, వేమూరి బుజ్జి, కార్పొరేటర్ తాడి కృష్ణలత, బేతంశెట్టి శైలజ, వైసిపి నగర అధ్యక్షులు కటారి శంకర్, పార్టీ నాయకులు గంటా రామానాయుడు, గొర్రెపాటి శ్రీను, ఈదుపల్లి గురునాథం, ఓగిరాల వెంకట్రావు, తమ్మినేని మాధవి, సువర్ణ, వైసిపి 30వ డివిజన్ అధ్యక్షులు మురళి, 32వ డివిజన్ అధ్యక్షులు కోసూరి శేఖర్, 34వ డివిజన్ అధ్యక్షులు తోటపల్లి సోమశేఖర్, గద్దలగుంట గ్రామ అభివృద్ధి కమిటి నాయకులు ఆరిగ శ్రీను, కొల్లా మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 27వ డివిజన్‌కు చెందిన పలువురు టిడిపి యువకులు వైసిపిలో చేరారు.

'జోడాకులు' గుర్తుకే జై..

- ఐఎల్‌టిడి కంపెనీ ఎన్నికల్లో సిఐటియు అనుబంధ సంఘం ఘన విజయం
- ఫెడరేషన్ కార్మికుల విజయోత్సవ ర్యాలీ
- మొత్తం 2053 ఓట్లలో 338 ఓట్ల మెజారిటీ

ప్రజాశక్తి-చీరాల

ఐఎల్‌టిడి కంపెనీ యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో సిఐటియు అనుబంధ వర్కర్స్ ఫెడరేషన్ ఘన విజయం సాధించింది. కంపెనీలో చీరాలలో 1546, రాజయండ్రిలో 37, అనపర్తిలో 470 కలిపి మొత్తం 2053 ఓట్లకు గానూ సిఐటియు అనుబంధ ఫెడరేషన్ 338 ఓట్ల మెజారిటీతో రాష్ట్ర స్థాయిలో కంపెనీలో గుర్తింపు పొందింది. ఉదయం నుండి ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల్లో విజయం సాధించడంతో కార్మికులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. టిఎన్‌టియు గంట మూగబోయింది. ఐఎన్‌టియుసి పుష్పం రాలిపోయింది. సిఐటియు ఫెడరేషన్ 'జోడాకులు' గుర్తుకే కార్మికులు జై కొట్టారు.

సిఐటియు అనుబంధ ఐఎల్‌టిడి వర్కర్స్ ఫెడరేషన్‌కు, టిఎన్‌టియుసి యూనియన్‌కు ప్రధాన పోటీ నెలకొంది. ఇప్పటివరకు గుర్తింపు యూనియన్‌గా ఉన్న ఐఎన్‌టియుసి మూడోస్థానంకు పడిపోయింది. ఇప్పటి వరకు గుర్తింపు యూనియన్‌గా ఉన్న ఐఎన్‌టియుసి కంపెనీ యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందంలో అధికారికంగా 200 మంది కార్మికులు, అనధికారికంగా మరో 200 మంది కార్మికులను పని నుండి తొలగించడంతో కార్మికుల్లో తీవ్ర వ్యతిరేకత చోటుచేసుకుంది. గతంలో సిఐటియు అనుబంధ ఫెడరేషన్ గుర్తింపు యూనియన్‌గా ఉన్న కాలంలో కంపెనీ యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందంలో కార్మికుల వేతనాలు గణనీయంగా పెంచిందని నాయకులు తెలిపారు. వేతనాలతో పాటు కార్మికుల కుటుంబ సభ్యులందరికీ వైద్య సౌకర్యం, కార్మికుల పిల్లలకు విద్య, ఉపకార వేతనాలు వంటి సౌకర్యాలను ఫెడరేషన్ సాధించి పెట్టిందని ఫెడరేషన్ నేతలు అన్నారు. రెండు యూనియన్ల మధ్య పోలికలో కార్మికులు ఫెడరేషన్ వైపు మొగ్గుచూపడంతో ఫెడరేషన్ ఎన్నికల్లో విజయం సాధించింది. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వాసంశెట్టి వెంకటరావు మాట్లాడుతూ కార్మికులందరూ సైనికులుగా పనిచేసి.. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించి విజయం సాధించారని అన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా ఉంటే ఎలాంటి విజయాన్ని అయినా సాధించవచ్చని ఐటిసి ఎన్నికలు మరోసారి రుజువు చేశాయన్నారు. ఫెడరేషన్ కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ మూడు ప్రాంతాల్లో జరిగిన ఐఎల్‌టిడి ఎన్నికలలో ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్‌టిడి వర్కర్స్ సిఐటియును అఖండ మెజారిటీతో గెలిపించిన కార్మికులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికలు జరగకుండా కులాల వారీగా విడదీయాలని ప్రయత్నించారని, తప్పుడు అగ్రిమెంట్లు చేశారని అయితే వాటన్నింటికీ వ్యతిరేకంగా కార్మికులు తీర్పు ఇచ్చారని చెప్పారు. ఎన్నికల ప్రక్రియను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు బోయిన పోతురాజు, గంట సుధీర్, కోశాధికారి నక్కల సుధీర్, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ బాబురావు, ఎం వసంతరావు, సిఐటియు నాయకులు పి కొండయ్య, ఫెడరేషన్ సీనియర్ నాయకులు చెల్లి డేవిడ్, కొండ్రు యోహాను, నక్కల యానాదిరావు, మేడికొండ సత్యమూర్తి, పి కాలేశా పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకులు పులిపాటి బాబురావు ఫెడరేషన్ కార్మికులకు మద్దతు ప్రకటించారు.

సెక్రటేరియట్ ముట్టడిని జయప్రదం చేయండి

డిసిసి అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి పిలుపు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను మోసం చేయటాన్ని ఖండిస్తూ ఈనెల 22న రాష్ట్ర సచివాలయ ముట్టడిని జయప్రదం చేయాలని డిసిసి అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక డిసిసి కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 22న రాష్ట్ర సెక్రటేరియట్ కార్యాలయాన్ని ముట్టడించాలని పిలుపునిచ్చారన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందు నిరుద్యోగులు, యువతకు అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్‌సిని 25 వేల పోస్టులతో నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారన్నారు. కేవలం 6,100 పోస్టులకు నోటిఫికేషన్ వెనక ఎవరిని మోసం చేయడానికి సిద్ధమో సిఎం చెప్పాలన్నారు. 2019లో 25 వేల పోస్టులు ఖాళీలు ఉంటే ఐదేళ్ళ తరువాత దాదాపు 40 వేల ఖాళీలు భర్తీ చేయాల్సిన జగన్ రెడ్డి ప్రభుత్వం కేవలం 6100 పోస్టులు భర్తీ చేయడం నిరుద్యోగ యువతని మోసం చేయటమేనని తెలిపారు. 2019 ఎన్నికల్లో మేనిఫెస్టోలో భాగంగా ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి నేటికి జాబ్‌లు ప్రకటించని పరిస్థితి లేదన్నారు. పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు పిలుపు మేరకు రాష్ట్ర సచివాల య ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమా వేశంలో ఎస్‌సి సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉద్దండి మల్లికార్జున రావు, జిల్లా ఐఎన్‌టియుసి చైర్మన్ ఉంగరాల శ్రీనివాసులు, పిసిసి సభ్యులు రసూల్, సుబ్బారావు, ఒంగోలు రూరల్ మండలం అధ్యక్షులు బుజ్జి, జిల్లా నాయకులు మన్నం ప్రసన్నరాజు, నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

పిఎం విశ్వకర్మను వినియోగించుకోండి

ఐఇడిఎస్ ఏడీ డాక్టర్ కెఎల్ఎన్ రెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అట్టడుగు సాంప్రదాయ చేతివృత్తిదారులకు పిఎం విశ్వకర్మ పథకం ద్వారా లబ్ధి కలుగుతుందని ఐఈడిఎస్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కెఎల్ఎన్ రెడ్డి తెలిపారు. స్థానిక కావేరి గ్రాండ్ సమావేశ మందిరంలో విశాఖపట్నంలోని ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ అండ్ ఫెసిలిటేషన్ కార్యాలయం ఆధ్వర్యంలో పిఎం విశ్వకర్మ అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎం విశ్వకర్మ పథకంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. డాక్టర్ కెఎల్ఎన్ రెడ్డి మాట్లాడుతూ అట్టడుగు సాంప్రదాయ చేతి వత్తిదారులందరు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఐసి జనరల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు, ప్రకాశం జిల్లా విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి, బాలసుబ్రహ్మణ్యం అనిల్ కుమార్. పాల్గొని ప్రసంగించారు. అనంతరం డాక్టర్ కెఎల్ఎన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా విశ్వబ్రహ్మణ సంఘం మహిళ ప్రతినిధి వినుకొండ శ్యామల, ప్రసన్న లక్ష్మి, 170 మంది కళాకారులు/హస్తకళాకారులు పాల్గొన్నారు.

అవినీతికి అడ్డుకట్ట పడేనా..?

- నగరపాలక సంస్థలో చెలరేగిపోతున్న లంచావతారులు
- కొత్త కమిషనర్ దృష్టి సారించాలని ప్రజల వేడుకోలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో అవినీతికి అడ్డుఅదుపు లేకుండా పోతోంది. ఏపని చేయాలన్నా కార్పొరేషన్ ఉద్యోగులకు చేతులు తడపాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. సచివాల యాల వ్యవస్థ ద్వారా పాలన ప్రజల వద్దకు తెచ్చామని, లంచాలు లేకుండా ప్రజలకు నేరుగా పనులు జరుగు తున్నాయని ప్రభుత్వం ఆర్భాటంగా చెబుతున్నా.. ఒం గోలు నగరపాలక సంస్థలో మాత్రం అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. సచివాలయ ఉద్యోగులను సైతం కార్పొరేషన్ అధికారులు అవినీతి రొంపిలోకి లాగు తున్నారు. తమ అవినీతిలో వాటా ఇస్తామని చెప్పి సచి వాలయ ఉద్యోగులను లంచాలకు ప్రోత్సహిస్తున్నారు.

కార్పొరేషన్‌లో ఏ సేవకైనా సచివాలయల నుంచి దరఖాస్తు చేసుకోమని చెబుతున్నారు. అక్కడ నుంచి దరఖాస్తు కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లిన తరువాత అక్కడ డాక్యుమెంట్లు పరిశీలించి, పని పూర్తి చేయాల్సి ఉంటుంది. పని పూర్తి అయిన తరువాత సచివాలయం నుంచి దరఖాస్తుదారులు ధృవీకరణ పత్రాలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఒంగోలు నగరంలో మాత్రం కార్పొరేషన్ సేవలకై ఏదైనా దరఖాస్తును సచివాలయం నుంచి పంపినప్పటికీ దరఖాస్తు దారుడు తిరిగి మరలా కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి సంబంధిత ఉద్యోగులను కలవాల్సి వస్తుంది. అక్కడ ఉద్యోగుల చేయి తడిపిన తరువాతనే కార్పొరేషన్ కార్యాలయం నుంచి దరఖాస్తు సచివాలయానికి బదలాయించబడుతోంది. ప్రత్యేకించి నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగంలో ఈ జాడ్యం ఎక్కువగా ఉంది. ఈ విభాగంలో ఏదైనా కొత్త ఇంటికి పన్ను వేయాలన్నా, ఇంటిపన్ను పేరు మార్పు చేయాలన్నా, ఖాళీ స్థలానికి పన్ను వేయాలన్నా దరఖాస్తుదారులు సచివాలయం నుంచి అప్లై చేసుకుంటున్నారు. ఈ తంతంగం అంతా ఆన్‌లైన్‌లో పూర్తి చేయాల్సి ఉంది. అయితే సచివాలయం నుంచి దరఖాస్తు చేసుకున్న తరువాత కార్పొరేషన్ రెవెన్యూ సిబ్బంది దరఖాస్తుదారులకు ఫోన్ చేస్తున్నారు. ఆఫీసుకు వచ్చి కలవమని చెబుతున్నారు. ఆఫీసు ఖర్చులు ఉన్నాయంటూ దరఖాస్తుదారులతో బేరసారాలు పెడుతున్నారు. పనిని బట్టి లంచం ఫిక్స్ చేసి మరీ వసూలు చేస్తున్నారు. పని పూర్తి కావాలంటే చేతులు తడపాల్సిందేనని గ్రహించిన దరఖాస్తుదారులు తప్పని పరిస్థితుల్లో లంచాలు ముట్టజెబుతున్నారు. ఈ వ్యవహారంలో సాధారణ, మధ్య తరగతి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అన్ని కాగితాలూ సక్రమంగా ఉన్నా లంచం ఎందుకు ఇవ్వాలని కొంతమంది ఎదురు తిరుగుతున్నారు. అలాంటి వారి కాగితాల్లో ఏదో ఒక చిన్న లోపాన్ని వెతికి వారి దరఖాస్తులను కార్పొరేషన్ అధికారులు తిరస్కరించిన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. ఇదంతా నగరపాలక సంస్థ కార్యాలయంలో బహిరంగ రహస్యమే. సెక్షన్ గుమస్తా నుంచి రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మొదలు రెవెన్యూ అధికారి, కార్పొరేషన్ ఉన్నతాధికారుల వరకు ఈ లంచాలలో భాగస్వామ్యం ఉందనేది కూడా అందరికీ తెలిసిందే.. కార్పొరేటర్లు వెళ్లినప్పుడు ఉద్యోగులు వారి పనులు వెంటనే చేసి పెడుతుండటంతో కార్పొరేటర్లు కూడా కౌన్సిల్ సమావేశాల్లో ఉద్యోగుల అవినీతి మీద ఏం మాట్లాడని పరిస్థితి కనిపిస్తోంది.

ఇక టౌన్‌ప్లానింగ్ సెక్షన్‌లో ఏ చిన్న పని కావాలన్నా భారీగానే ముడుపులు చెల్లించుకోవాల్సి వస్తుందని దరఖాస్తుదారులు వాపోతున్నారు. నిబంధల ప్రకారం భవన నిర్మాణ అనుమతులు పొందడానికి ఒక రేటు. నిబంధనలకు విరుద్ధంగా కట్టే కట్టడాలకు మరొక రేటు నిర్ధారించి మరీ ఆ సెక్షన్‌లో ఉద్యోగులు దండుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నగరంలో జరిగే అక్రమ కట్టడాలు కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులకు కాసులు కురిపిస్తున్నాయి. అక్రమ కట్టడాలు ఫ్లోర్‌కు ఒక రేటు నిర్ధారించి మరీ వసూలు చేస్తున్నారని బిల్డర్లు చెబుతున్నారు. మూడు అంతస్తులకు అనుమతి తీసుకొని ఆరు అంతస్తులు కట్టినా అధికారుల చేతులు తడిపితే పట్టించుకోని పరిస్థితి కనిపిస్తోంది. వాస్తవానికి ఒక భవన నిర్మాణానికి, అపార్ట్‌మెంట్‌కు అనుమతి మంజూరు చేయాలంటే కమిషనర్ నేరుగా ఆ ప్రాంతానికి వెళ్లి కట్టడం తీరు తెన్నులు పరిశీలించాలి. డాక్యుమెంట్, ప్లాన్‌ల ప్రకారం అనుమతి ఇచ్చిన అనుమతులు మేరకే కట్టడాలు జరుగుతున్నాయా..? లేక అనుమతులకు మించి ఏమైనా కట్టడాలు చేస్తున్నారా..? అని చూడాలి. నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు చేసేవారిమీద చర్యలు తీసుకోవాలి. ఒంగోలు నగరంలో వందల సంఖ్యలో అక్రమ కట్టడాలు జరుగుతున్నా గడిచిన నాలుగైదు సంవత్సరాలలో ఒక్క కట్టడం మీద కూడా అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అందుకు కారణం టౌన్‌ప్లానింగ్ సెక్షన్‌లో అవినీతి మూడు పువ్వులు, ఆరు కాయలుగా పరిఢవిల్లుతోందని కార్పొరేషన్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. టౌన్‌ప్లానింగ్ అధికారుల అవినీతిలో పలు సచివాలయాల ప్లానింగ్ సెక్రటరీలను భాగస్వామ్యం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

ఇక ఇంజినీరింగ్ సెక్షన్‌లో అవినీతి అంతా ఇంతా కాదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్ చేసే పనుల్లో ఎక్కడా నాణ్యతా ప్రమాణాలు కానరాడం లేదు. క్వాలిటీ కంట్రోల్ పర్యవేక్షణ ఉండటం లేదు. క్వాలిటీ కంట్రోల్ పాత సర్టిఫికెట్లు పెట్టి బిల్లులు చేస్తున్నారని పలువురు కార్పొరేటర్లు విమర్శిస్తున్నారు. ఏదైనా పని చేసే ముందు అంచనాలు తయారు చేయడంలో, పనిచేసిన తరువాత వర్కు రికార్డు చేయడంలోనూ పొంతన లేని లెక్కలు వేసి కాంట్రాక్టర్లు, అధికారులు భారీగా అవినీతికి పాల్పడుతున్నారని ప్రతిపక్ష కార్పొరేటర్లు విమర్శిస్తున్నారు. ఈ సెక్షన్‌కు రెగ్యులర్ ఇంజినీర్ లేక పోవడంతో ఉద్యోగుల పనిమీద పర్యవేక్షణ కూడా ఉండటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కొత్తగా ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఈనెల ఒకటో తేదిన బాధ్యతలు స్వీకరించిన జస్వంతరావు గతంలో పనిచేసిన ప్రాంతాలలో ఆయనకు మంచి పేరు ఉందనే చర్చ జరుగుతోంది. పనిలో ముక్కుసూటిగా వ్యవహరిస్తారని సమాచారం. ఒంగోలు నగరపాలక సంస్థలో అవినీతి జలగల మీద కూడా ఆయన దృష్టి పెట్టి అవినీతిని పారదోలాలని నగర అభివృద్ధిని కాంక్షించేవారు కోరుతున్నారు.

రైతులకు బహుమతులిస్తున్న సర్పంచ్ రాంబాబు

మేలు జాతి దూడల ప్రదర్శన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని అద్దేపల్లి గ్రామంలో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో మేలు జాతి దూడల ప్రదర్శన మంగళవారం నిర్వహించారు. పశువర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ ఎం హనుమంతరావు దూడల ప్రదర్శనలో పాడి రైతులకు సూచనలు చేశారు. సర్పంచ్ పి రాంబాబు దూడల ప్రదర్శన ప్రారంభించి అధ్యక్షత వహించారు. పాడి రైతులు పశు పోషణపై శ్రద్ధ వహించాలని హనుమంతరావు సూచించారు. మేలు జాతి పశువుల ఎంపికకు అవసరమైన సలహాలు సూచనలు పశు వైద్యుల నుండి పొందాలన్నారు. ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. భీమా సౌకర్యంతో పాటు అనేక రాయితీలు కల్పించిందని అన్నారు. దూడలకు సకాలంలో టీకాలు వేయించటం, నట్టల నివారణకు తగిన జాగ్రత్తలు వహించాలని అన్నారు. దూడల ప్రదర్శనలో తుమ్మలచెరువు కిరణకు చెందిన దూడ ప్రథమ స్థానం, కటివరకు మాణిక్యంకు ద్వితీయ స్థానం, రావులపల్లి నాగసుమకు తృతీయ స్థానం లభించింది. ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి రైతుకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వై కేదారేశ్వరరావు, రేపల్లె సహాయ సంచాలకులు జి నరేంద్రబాబు, పశు వైద్యులు రెహమాన్ బేగ్, రంజిత, హిమప్రియ, శివకుమారి, ప్రవీణ్ కుమార్, మీనాక్షి దేవి, షబీర, సుల్తాన్ పాల్గొన్నారు.

కోళ్ల ఫారం పరిశీలన

ప్రజాశక్తి - కొల్లూరు

పరిశీలిస్తున్న హనుమంతరావు

మండలంలోని కోళ్ల ఫారంలను పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి ఎం హనుమంతరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోళ్లల్లో ఎలాంటి వ్యాధులు లేవని తెలిపారు. ప్రజలు భయపడాల్సిన పనిలేదని అన్నారు. గుడ్లు, మాంసం తీసుకోవచ్చని అన్నారు. ఆయన వెంట వేమూరు ఎడి జనార్ధనరావు, కొల్లూరు పశువైద్యశాల అధికారి బట్టు యశ్వంత్ ఉన్నారు.

బాల్యవివాహాలు నేరం

ప్రజాశక్తి - సంతమాగులూరు

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, సరైన వయసు రాకముందే వివాహాలు చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, బాలికలు అనారోగ్యం పాలవుతారని బాలల పరిరక్షణ యూనిట్ జిల్లా కౌన్సిలర్ రాజోలిని అన్నారు. మండలంలోని మక్కెన వారి పాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఐసిడిఎస్ డిసిపియు ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిరోధంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలోని 8, 9, 10వ తరగతి చదువుతున్న బాల, బాలికలకు యుక్త వయసు వచ్చే వారిలో కలిగే శారీరక, సహజ మార్పులు, తీసుకోవలసిన జాగ్రత్తలు, బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు, బాల్య వివాహాలకు చట్టం విధించే శిక్షలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిడిపిఓ డి సుధ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రమీల, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు, పాఠశాల హెచ్‌ఎంలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి - యద్దనపూడి

మండల కేంద్రమైన యద్దనపూడి ఉన్నత పాఠశాల నందు బుధవారం మధ్యాహ్నం 3.00 గంటలకు జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ పి రంజిత్ బాషా, జిల్లాలోని ఇతర శాఖల అధికారులు పాల్గొంటారని తహశీల్దారు నాగరాజు తెలిపారు. మండల ప్రజలు తమ సమస్యలను ఆయా శాఖల అధికారుల దృష్టికి తెచ్చి అప్పటికి అప్పుడే పరిష్కారం పొందవచ్చని చెప్పారు.

నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యం

ఆల్ తెలుగు ప్రజాపార్టీ వ్యవస్థాపకులు శివభాగ్యరావు

ప్రజాశక్తి - బాపట్ల

మాట్లాడుతున్న శివభాగ్యరావు

నిరుద్యోగాన్ని నిర్మూలించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తమ పార్టీ కృషి చేస్తుందని ఆల్ తెలుగు ప్రజా పార్టీ వ్యవస్థాపకులు కటికల శివభాగ్యరావు అన్నారు. పట్టణంలో పటేల్ నగర్లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ప్రజా తీర్పు కోసం రంగంలోకి దిగుతున్న తమ పార్టీని ప్రజలు ఆదరిస్తే రైతులు, చేతి వృత్తి దారులు తయారు చేసిన ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. సేద్యానికి సంబంధించి వ్యవసాయదారులకు మారుతున్న కాలానికి అనుగుణంగా అధిక ఆహార ఉత్పత్తులు సాధించేందుకు శిక్షణ ఇచ్చి అవసరమైన ప్రోత్సాహం కల్పిస్తామని అన్నారు. కాంట్రాక్టు వ్యవస్థను క్రమబద్ధీకరించి ప్రభుత్వమే యువతకు ఎలక్ట్రికల్, ఫిట్టర్, వెల్డర్ లాంటి శిక్షణ ఇచ్చి వారికే ఆయా పనులకు సంబంధించి కాంట్రాక్టు అప్పగించే విధంగా కృషి చేస్తామని అన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేస్తుందని అన్నారు. పదవీ విరమణ జరుగుతున్నప్పటికీ తిరిగి ఆయా పోస్టులు భర్తీకి నియామకాలు జరగడం లేదని అన్నారు. దీంతో రాష్ట్రంలో నానాటికి నిరుద్యోగం పెరిగిపోతుందని అన్నారు. జాబ్ క్యాలెండర్‌తో అవసరం లేకుండా పని చేసే ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఆల్ తెలుగు ప్రజా పార్టీ ప్రత్యేక ఎజెండాతో ముందుకెళుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీని ఆదరించాలని కోరారు. జిల్లాలో స్నేహ క్లబ్ ద్వారా గత రెండు దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. సమావేశంలో ఆల్ తెలుగు ప్రజా పార్టీ బాపట్ల పార్లమెంట్ సోషల్ మీడియా అధ్యక్షులు జంగా నాగేశ్వరరావు, యువజన విభాగం అధ్యక్షులు కటికల మోషే పాల్గొన్నారు.

పిహెచ్‌సిని పరిశీలించిన డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - మేదరమెట్ల

మేదరమెట్ల పిహెచ్‌సి పరిశీలిస్తున్న డిఎం అండ్ హెచ్ఒ

స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఎస్ విజయమ్మ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టి వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సిలో డెలివరీ గదులు, ఐఎల్ఆర్, డీప్ ఫ్రిడ్జి ఫ్రీజర్స్, ఫార్మసీ విభాగాలను పరిశీలించారు. ఆర్‌సిహెచ్ పోర్టల్ ద్వారా ఎఎన్ఎం గర్భవతుల నమోదు, వారికి అందించే సదుపాయాలు శ్రద్ధతో అందించాలని సూచించారు. మార్చి 3న జరిగే పల్స్ పోలియోను విజయవంతం చేయడానికి సూచనలను ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ చిట్టిబాబు, డాక్టర్ పి నిఖిలరెడ్డి, డాక్టర్ మనోజ్ పాల్గొన్నారు.

వాలంటీర్లకు సన్మానం నిర్వహించాలి

ప్రజాశక్తి - పంగులూరు

కార్యదర్శుల సమావేశంలో ఎంపిడిఒ మ్యాథ్యూ బాబు

ఈనెల 21న స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో జరిగే వాలంటీర్ల సన్మాన సభను విజయవంతం చేయాలని ఎంపీడీఒ మ్యాథ్యూబాబు కార్యదర్శులను కోరారు. స్థానిక ఎంపీడీఒ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీల సమావేశం మంగళవారం నిర్వహించారు. సచివాలయాల పరిధిలో వాలంటీర్లు అందిస్తున్న సేవలకు అనుగుణంగా సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అనే మూడు రకాల అవార్డులు అందిస్తున్నామని చెప్పారు. సేవా మిత్ర అవార్డుకు మండలంలోని 248మంది వాలంటీర్లు ఎంపికయ్యారని తెలిపారు. వీరికి ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున నగదు బహుమతి అందిస్తున్నట్లు చెప్పారు. సేవారత్న అవార్డుకు మండల స్థాయిలో ఐదుగురు వాలంటీర్లు ఎంపికయ్యారని, వీరికి ఒక్కొక్కరికి రూ.30వేలు, నియోజకవర్గ స్థాయిలో సేవా వజ్ర అవార్డుకు ఐదుగురు వాలంటీర్లు ఎంపిక కాగా వీరిలో మండలం నుండి ఇద్దరు ఉన్నారని తెలిపారు. పంగులూరు, బూదవాడ సచివాలయాల నుండి ఒక్కొక్కరు ఎంపికయ్యారని చెప్పారు. వీరికి ఒక్కొక్కరికి రూ.45వేల చొప్పున నగదు బహుమతి అందిస్తున్నామని తెలిపారు. వీరందరినీ ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు అందరూ విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈఓఆర్డి బి రాంబాబు, సెక్రటరీలు పాల్గొన్నారు.

నేడు విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - బాపట్ల

ఈనెల 21న అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా బాపట్ల రచయితల సంఘం, పెన్మెత్స నాగరాజు, రోటరీ క్లబ్, చీరాల ఐత్తుల సర్వీస్ ట్రస్ట్ సౌజన్యంతో శ్రీ పెన్మెత్స శ్రీ రామరాజు స్మారక రాష్ట్ర స్థాయి వచన కవితల పోటీల్లో విజేతల వివరాలను అధ్యక్షుడు తిమ్మన శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి నందిరాజు విజయ్ కుమార్ మంగళవారం ప్రకటించారు. మాతృభాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కవితల పోటీల్లో ప్రథమ బహుమతిని జి రామచంద్రరావు (చెరుకుపల్లి), ద్వితీయ చుండూరు శేషమాంబ (గుంటూరు), తృతీయ హైమావతి సత్య (తణుకు), చెన్నాప్రగడ శర్మ (విజయవాడ)కు ఈనెల21న స్థానిక రోటరీ కళ్యాణ మండపంలో అందజేయనున్నట్లు తెలిపారు. కరిపే రాజ్ కుమార్ (నిర్మల్), నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి (కొలకలూరు) ప్రత్యేక బహుమతులు, లీల కృష్ణ (తెనాలి), లేదాళ్ళ రాజేశ్వరరావు (లక్కెట్టిపేట) ప్రోత్సాహక బహుమతులను అందజేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి బీరం సుందరరావు, వర్ధమాన సినీ కవి ధవళేశ్వరపు జగదీష్ మాతృ భాష ఔన్నత్యంపై ప్రత్యేకంగా ప్రసంగిస్తారని తెలిపారు. ప్రముఖ కవులు నారాయణం శేషుబాబు, అబ్దుల్ హఫీజ్, వంగర శ్రీధర్ లకు శ్రీ పెన్మెత్స శ్రీ రామరాజు సాహిత్య పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఎయిమ్ ఫర్ సేవ సంస్థ బాలలచే వంకర టింకర శొ అను సందేశాత్మక హాస్య నాటిక ప్రదర్శిస్తారని తెలిపారు. ఇలాంటి పోటీలు కొత్త ఆలోచనలను, సృజనాత్మకతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

రవిచంద్ర వివాహ వేడుకల్లో మాజీ మంత్రి ఆనంద బాబు

వివాహ వేడుకల్లో ఆనందబాబు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గోవర్ధనగిరి సుధాకర్ కుమారుడు రవిచంద్ర వివాహ వేడుకల్లో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. రేపల్లె ఎంపీఏ హాలులో జరిగిన ఈ వివాహ వేడుకల్లో ఆయనతో పాటు టిడిపి మండల కన్వీనర్ వాకా శేషుబాబు, వేమూరు నియోజకవర్గ రైతు నాయకులు వేములపల్లి జగన్నాధరావు, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, మాచర్ల నాగరాజు ఉన్నారు.

జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అవసరం

ప్రజాశక్తి - బాపట్ల

మాట్లాడుతున్న శ్యాంప్రసాద్

మతతత్వ శక్తుల నుండి దేశాన్ని కాపాడాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అవసరం ఎంతో ఉందని బాపట్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న మేకా శ్యాంప్రసాద్ అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయస్థాయిలో చౌకబారు రాజకీయాలకు తెరదించి హుందాతనమైన రాజకీయాలు నడవాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. రాష్ట్ర విభజనపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ప్రాంతీయ పార్టీలు పట్టించుకోక పోవడంతో నేడు రాష్ట్రానికి ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో రెండు ప్రాంతీయ పార్టీలు బిజెపిని ప్రసన్నం చేసుకోవడంలో పోటీ పడుతున్నాయని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కాపాడటంలో ఇద్దరూ కలిసి మోసం చేస్తున్నట్లు ఉందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి విధానాలను టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు సమర్థిస్తున్నాయని ఆరోపించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ, రైల్వే జోన్, కడప స్టీల్ వంటి అభివృద్ధి కార్యక్రమాల కోసం కేంద్రంలో కాంగ్రెస్ బాపట్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకు అధిష్టానం హామీ ఇచ్చిందని అన్నారు. బాపట్ల ప్రాంతానికి చెందిన తాను వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇస్తే పోటీ చేస్తానని అన్నారు. సీటు ఇవ్వకపోయినా కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.

ఎయిడెడ్ యాజమాన్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని పివియుఎస్ఓ యుపి ఎయిడెడ్ స్కూల్, పివియుఎస్ఓ ఇంగ్లీషు, తెలుగు మీడియం ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా ఒకే ప్రాంగణంలో రెండు పాఠశాలలు నడుపుతున్నారని ప్రజాసంఘాల ప్రతినిధులు స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గాలి శేషారెడ్డి అనే వ్యక్తి ఈ రెండు పాఠశాలలకు కరస్పాండెంట్, మేనేజర్ అని తెలిపారు. ఆయన కుమారుడైన అనిల్ కుమార్‌రెడ్డి అదే ఎయిడెడ్ స్కూల్లో ప్రభుత్వ ఉపాధ్యాయు నిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పని చేయకుండా అదే ప్రాంగణంలోని ప్రైవేటు స్కూలు నందు పనిచేస్తున్నాడని ఆరోపించారు. ఒకే ప్రాంగణంలో నడుపు తున్న ఎయిడెడ్, ప్రవేటు పాఠశాలలతోపాటు స్వర్ణరోడ్డులోని శ్రీవాసవి ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు కూడా విధులు నిర్వహిస్తు ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాడని పేర్కొన్నారు. ఎయిడెడ్ స్కూల్లో రోస్టర్ విధానాన్ని అనుసరించకుండా తన ఇష్టం వచ్చిన విధంగా ఉద్యోగులను భర్తీ చేశారని ఆరోపిం చారు. ఎస్‌విపిఎయుపి స్కూల్లో సైన్స్ ఉపాధ్యాయ రాలిగా పని చేస్తున్న హైమావతిని నిబంధనలకు విరుద్ధంగా తన స్వంత స్కూల్‌కు శాశ్విత ప్రాతి పదికన భర్తీ చేశారని తెలిపా రు. అతనిపై విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకో వాలని కోరారు. వినతి పత్రం అందజేసినవారిలో బిసి ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు తాడిబోయిన లక్ష్మీ ప్రసాద్, ప్రపంచ మానవ హక్కుల కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు జి ప్రేమ్‌కుమార్, అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం అధ్యక్షులు యరోకుల శ్రీనివాస్ యధవ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు బి లక్ష్మి నరసయ్య, బలహీనవర్గాల సమాఖ్య రాష్ట్ర నాయకులు గొట్టిపాటి కమలాకర్ పాల్గొన్నారు.

వైసిపి పాలనలో భవన నిర్మాణాలేవీ?

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రం, మేజర్ పంచాయతీగా ఉన్న భట్టిప్రోలుకు ప్రస్తుత వైసీపీ పాలనలో ఏ ఒక్క భవన నిర్మాణాలు నోచుకున్న దాఖలు లేవు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో పంచాయతీలను సచివాలయాలుగా మార్పుచేశారు. దాని కనుగుణంగా నూతన సచివాలయ భవనం, వెల్నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రాలకు తగిన నిధులను మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టించింది. ప్రభుత్వం నూతనంగా సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చిన ఆదిలోనే భట్టిప్రోలు, మానేపల్లి చెరువులో టిడిపి ప్రభుత్వం పూడ్చిన స్థలంలో సచివాలయం2 భవనాన్ని నిర్మించేందుకు మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున చేతుల మీదగా శంకుస్థాపన చేశారు. ఆ ప్రాంతంలో వైద్యశాల ఉండటం, సమీపంలో బస్టాండ్ సెంటర్ ఉండటంమే కాక బౌద్ధ స్తూపం కూడా అందుబాటులో ఉండటంతో సచివాలయ భవనం నిర్మిస్తే ప్రజలకు అన్ని విధానాల సౌకర్యంగా ఉంటుందని ప్రజలు భావించారు. కానీ చెరువు భూమి కొంత వివాదంగా ఉండటంతో సాంకేతిక లోపం కారణంగా అక్కడ భవప నిర్మానం చేపట్టేందుకు నాయకులు, అధికారులు ముందుకు రాలేదు. దీంతో ఒక ఏడాది పాటు సచివాలయం నిర్మాణానికి స్థల అన్వేషణ చేపట్టారు. ప్రభుత్వ భూమి లేకపోవడంతో దాతలైనా స్థలాన్ని ఇస్తారేమోనని వేచి చూసినప్పటికీ ఫలితం లేకపోవడంతో భట్టిప్రోలు విఠలేశ్వర నగర్ కాలనీలో ఉన్న సామజిక స్థలంలో సచివాలయం2, రైతు భరోసా, వెల్నెస్ సెంటర్ నిర్మాణాలు చేపట్టేందుకు అధికారులు సంసిద్ధమయ్యారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. రూ.75లక్షలతో నిర్మించాల్సిన ఈ భవనాలకు ముందుగా ప్రభుత్వం నుండి 543సిమెంట్ బస్తాలను కూడా మంజూరు చేసింది. కానీ నిర్మాణ దారుడు ముందుకు

అద్దె భవనంలో భట్టిప్రోలు సచివాలయం2

రాకపోవడంతో అది కాస్త నిలిచిపోయింది. ఇక్కడ ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే కాలనీ కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని కాలనీవాసులు భావించారు. కానీ నిర్మాణ దారుడి నిర్లక్ష్యం కారణంగా భవన నిర్మాణాలు చేపట్టకపోగా ప్రభుత్వం నుండి మంజూరైన సిమెంట్ బస్తాలు కూడా గల్లంతయ్యాయి. మండలంలో 11 సచివాలయాలు ఉండగా వాటిలో ఐలవరం సచివాలయం1, 2, ఎల్ఎస్ సెంటర్ పూర్తి చేసుకోగా రైతు భరోసా కేంద్రం నిర్మాణ దశలో ఉంది. సూరేపల్లి, కోనేటిపురం గ్రామాల్లో సచివాలయాలు ఇటీవల ప్రారంభోత్సవం జరిగాయి. అలాగే పెద్దపులివర్రు, తదితర గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్నాయి.

నేతల సమన్వయ లోపమే భట్టిపోలుకు శాపమా?

అధికార వైసిపిలో నాయకుల మధ్య నెలకొన్న సమన్వయ లోపం కారణంగా గ్రామంలో ఏ ఒక్క భవనాన్ని కూడా నిర్మించలేకపోయారనే ఆరోపణలు ఉన్నాయి. ఇదే భట్టిప్రోలుకు శాపమా అని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోనే నియోజకవర్గ నాయకులు ఉన్నప్పటికీ ఏ ఒక్కరూ భవన నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రాకపోవడం దురదృష్టమని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు. గ్రామానికి సమకూర్చే నిధులతోపాటు మండల పరిషత్తు నిధులు కూడా వివిధ రూపాల్లో దుర్వినియోగం అవుతూ ఉన్నాయని, ప్రభుత్వ మంజూరు చేసిన రూ.75లక్షల నిధులను గ్రామానికి సద్వినియోగపర్చి భవనాలు నిర్మించడంలో విఫలం చెందారనే ఆరోపణ ఉన్నాయి.

బిల్లులు మంజూరు కాక... జాప్యం

గడచిన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పనులు చేపడితే సకాలంలో బిల్లులు జమ కావడం లేదనే కారణంతో భవన నిర్మాణాలు చేపట్టలేకపోయారని చెబుతున్నారు. భట్టిప్రోలు మినహా మిగిలిన గ్రామాల్లో కొంత మంది నాయకులు ధైర్యం చేసి సొంత నిధులు వెచ్చించి భవన నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వ ప్రతిష్టను కాపాడినప్పటికీ భట్టిప్రోలులో మాత్రం అలాంటి చర్యలకు ముందుకు రాకపోవడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భట్టిప్రోలు సచివాలయం1 మాత్రం గత టిడిపి పాలనలో నిర్మించి ఉండగా దానిలోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. దీని పరిధిలో ప్రభుత్వం వైద్యశాల, మార్కెటింగ్ యార్డ్ గోడౌన్లు ఉండటంతో వాటికి నిధులు మంజూరు కాలేదు. నిధులు మంజూరైన సచివాలయం2 పరిధిలో అలాంటి భవనాల నిర్మాణాలు లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండటమే కాక సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఈ భవనాలకు పూర్తిస్థాయిలో అద్దె చెల్లింపులు లేకపోవడంతో గతంలో తాళాలు వేసిన సంఘటనలు ఉన్నాయి. మరో రెండు నెలల్లో ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇన్చార్జులు, దృష్టి సారించి ప్రభుత్వ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసినా ఎన్నికల అనంతరం నిర్మాణాలు చేపట్టుకునే వెసులుబాటు ఉంటుందని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బోల్తాపడ్డ రేషన్ బియ్యం లారీ

బియ్యం లారీ బోల్తా

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కృష్ణా జిల్లా మచిలీపట్నం నుండి గుంటూరు జిల్లా వినుకొండకు లోడుతో వెళుతున్న లారీ ప్రమాదవశాత్తు భట్టిప్రోలు వద్ద తిరగబడి పంట పొలాల్లోకి దూసుకు వెళ్ళింది. ఈ ఘటనలో సుమారు 100మీటర్లపైగా బియ్యం బస్తాలు కిందపడి బియ్యం నేలపాలు అయ్యాయి. మచిలీపట్నం నుండి బయలుదేరిన 04 %శ%6585 పెనుమూడి నుండి జాతీయ రహదారి 216పై తీవ్రంగా ప్రయాణిస్తూ భట్టిప్రోలుకు సమీపానికి రాగానే భట్టిప్రోలు, రేపల్లె జీబ్రా క్రాస్ వద్ద లారీ అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకు వెళ్ళింది. సంఘటన తెలుసుకున్న రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకొని జరిగిన పరిస్థితిని సమీక్షించారు. ఈ ఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. టిప్యూటీ తహశీల్దారు రవీంద్ర పరిస్థితిని సమీక్షించారు. బియ్యం బస్తాలను మరొక లారీ ద్వారా వినుకొండకు తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణం పూర్తికాక ముందే నిరంతరం ఈ రహదారిపై ఏదో ఒక ప్రమాదం జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - అద్దంకి

అంకమ్మరావు ఆత్మహత్య

మండలంలోని వెంపరాల గ్రామానికి చెందిన జి అంకమ్మరావు (32) ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం జరిగింది. స్థానికులు గమనించి 108కు సమాచారం అందించడంతో వైద్యశాలకు తరలించేలోపే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుని కుటుంబంలో ఇటీవల కాలంలో తరచూ గొడవలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాలంటీర్లను సత్కరిస్తున్న మోపిదేవి వెంకటరమణ

వాలంటీర్ల సేవలు అమోఘం

ప్రజాశక్తి - రేపల్లె

ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేర్చేందుకు వాలంటీర్లు చేస్తున్న సేవలు అరుదైన గౌరవంతో సత్కరించడం అభినందనీయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. పట్టణంలోని కృష్ణ థియేటర్ ఎదురుగా ఉన్న కళ్యాణ మండపంలో వాలంటీర్ల పురస్కార మహోత్సవం మంగళవారం నిర్వహించారు. ఆయన చేతుల మీదగా పురస్కారాలతో వాలంటీర్లను సత్కరించారు. వాలంటీర్లు అందిస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన సేవా మిత్ర, సేవా వజ్ర, సేవ రత్న పురస్కారాలకు పట్టణంలో 256మంది, మండలంలోని వివిధ సచివాలయాల్లో పనిచేస్తున్న 304మంది వాలంటీర్లను ఉత్తమ వాలంటీర్లుగా ఎంపిక చేసి పురస్కారాలు అందిచారు. కార్యక్రమంలో బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ, వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, విశ్వనాథ గుప్తా, వైసిపి పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, వైసిపి రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, బేతపూడి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

బాలాజీని కలిసిన ఎంపీపీ వాసు బాబు, జడ్పిటిసి రజిని

బాలాజీని కలిసిన నాయకులు

ప్రజాశక్తి - కారంచేడు

వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్చార్జిగా యడం బాలాజీని చీరాలలోని ఆయన నివాసం వద్ద పర్చూరు నియోజకవర్గంలో వివిధ మండలాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి అభినందనలు తెలిపారు. ఎంపీపీ నీరు కట్టువాసు బాబు, జెడ్పిటిసి యార్లగడ్డ రజిని శ్రీనివాసరావు, కొడవలివారిపాలెం పిఎసిఎస్ చైర్మన్ కొడాలి ధర్మారావు, స్వర్ణ సర్పంచి మధుబాబు, జరుబులవారిపాలెం సర్పంచి మాదాసు కుమారి, వైసిపి మండల నాయకుడు యార్లగడ్డ పాపారావు, రామ్మోహనరావు తదితరులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఆమంచి ఇన్చార్జిగా ఉన్నప్పుడు అతనికి దూరంగా ఉన్న వైసీపీ నేతలు కూడా బాలాజీని కలిశారు. రాబోయే ఎన్నికల్లో విజయ కేతనం ఎగరేస్తానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

చీరాల : వైసిపి పర్చూరు ఇన్చార్జిగా బాధ్యతలు యడం బాలాజీకి అప్పగించిన సందర్భంగా నియోజకవర్గంలోని అధికారులు, నాయకులు, కార్యకర్తలు, వైసీపీ అభిమానులు పట్టణంలోని బాలాజీ స్వగృహంలోని పార్టీ కార్యాలయంకు చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు.

ఆటల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - రేపల్లె

వాకో ఇండియా కిక్‌బాక్సింగ్ ఫెడరేషన్ 3వ ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో మండలంలోని కారుమూరు గ్రామానికి చెందిన యసం కోటినాగబాబు గోల్డ్ మెడల్ సాధించాడు. న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగిన 1-74కేజీల కేటగిరీ లైట్ కాంటాక్టులో జాదవ్ ఇండోర్ స్టేడియం, ఢిల్లీ ఐజీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో 2-74 కిక్‌లైట్ కేటగిరీలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించారని తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్‌లో కోటి నాగబాబును రూరల్ సీఐ ఎ మల్లికార్జునరావు సన్మానించారు.

టిడిపి నుండి వైసీపీలో చేరిక

సిరాజుద్దీన్‌కు వైసీపీలోకి ఆహ్వానిస్తున్న విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక అద్దేపల్లి గ్రామానికి చెందిన టిడిపి ముస్లిం మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు సిరాజుద్దీన్ తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, మోపిదేవి వెంకటరమణ సమక్షంలో వైసీపీలో మంగళవారం చేరారు. ఆయన ఆరు రోజుల క్రితం టిడిపి సభ్యత్వానికి, మైనార్టీ సెల్ పదవికి రాజీనామా చేశారు. టిడిపిలో ఇమడలేక బయటికి వచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి నుండి బుజ్జగింపు చేపడుతారేమోనని ఎదురు చూసినప్పటికీ ఎలాంటి చర్యలు లేకపోవడంతో వైసీపీలో చేరుతున్నట్లు ఆయన సన్నిహితులు తెలిపారు. వైసిపి ఇన్‌ఛార్జి వరికుటి అశోక్ బాబు ఆధ్వర్యంలో చుండూరు, అమర్తలూరు, భట్టిప్రోలు, వేమూరు మండలాల నుండి 100 కుటుంబాలకుపైగా టిడిపికి చెందినవాళ్లు వైసీపీలో చేరారు. కూచిపూడిలోని వైసిపి కార్యాలయం నుండి సుమారు 30 కారులు ఏర్పాటు చేసి భారీ ర్యాలీగా తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయానికి చేరుకొని వైసీపీ కండువాలు కప్పుకున్నారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైసిపి మండల కన్వీనర్ మార్ల శ్రీనివాసరావు, సూరేపల్లి పిఎసిఎస్ చైర్ పర్సన్ గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు (చిన్న బుజ్జి), ఎంపీపీ దివి లలిత కుమారి, జెడ్పిటిసిటి ఉదయభాస్కరి, కో ఆప్షన్ సభ్యులు ఫిరోజ్ మహమ్మద్ (సలీం), సర్పంచ్ దారా రవికిరణ్మయి, నాయకులు చెన్నయ్య, మల్లేశ్వరరావు, బాలాజీ ఉన్నారు.

సంతమాగులూరు : మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన నాలుగు కుటుంబాల టిడిపి నాయకులు ఎఎంసి వైస్ చైర్మన్ విప్పల ముసలారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కార్యాలయంలో వైసీపీ ఇన్‌చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి హనిమిరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. జూటూరి నరసింహారావు, ముత్యాల వెంకటరావు, మచ్చా వెంకటేశ్వర్లు, బత్తుల అంకమ్మరావు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : కూచినపూడి ఎఎంసి మాజీ చైర్మన్, ప్రముఖ న్యాయవాది బొర్రా వెంకటసుబ్బయ్య ఆయన అనుచరులు 300కుపైగా టిడిపి కార్యకర్తలు విజయసాయిరెడ్డి, మోపిదేవి వెంకటరమణ సమక్షంలో వైసిపిలో చేరారు. బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు పాల్గొన్నారు.

వైసిపిలోకి ఆహ్వానిస్తున్న హనిమిరెడ్డి

పండ్ల మొక్కల కోసం దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - పంగులూరు

ఎపీఒ కె సంతోషం

మండలంలో పళ్ళ మొక్కలు సాగు చేసే రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎపిఒ కె సంతోషం తెలిపారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ హార్టికల్చర్ ద్వారా పళ్ళ మొక్కలను రైతులకు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఐదు ఎకరాలలోపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసిల్లోని చిన్న, సన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఎకరాకు జామ మొక్కలు (తైవాన్ రకం) 440, నాటు జామ మొక్కలైతే 110, సపోటా 60, సీతాఫలం 260, దానిమ్మ 267, చింత 40, గులాబీలు అర ఎకరానికి 2 వేల మొక్కలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కావలసిన రైతులు తమ భూమికి సంబంధించి వన్ బి, పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంటు, పాన్ కార్డు, జాబ్ కార్డు నెంబరు తీసుకొని ఉపాధి హామీ కార్యాలయం వద్దకు రావాలని కోరారు.

సమస్యలు పరిష్కరించకపోతే

తగిన మూల్యం తప్పదు

- జెసి జిల్లా ఛైర్మన్ శరత్‌బాబు
- ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి
- 27న చలో అసెంబ్లీని జయప్రదం చేయాలి
- కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల మహాధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని జిల్లా జెసి ఛైర్మన్, ఎపి ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.శరత్‌బాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపుమేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం ఒంగోలు కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ ఉద్యోగులకు డిఎ బకాయిలు, సరెండర్ లీవుల కోసం ఉద్యోగులు ఉద్యమం చేసిన ప్రభుత్వం పట్టించుకోవట్లేదన్నారు, పే రివిజన్ కమిషన్ అరియర్స్ ఏపిజిఎల్ఐ, జిపిఎస్‌లు, మెడికల్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 27వ జరగనున్న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లను కోరారు. భవిష్యత్తులో ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి జెఏసి పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. జెఏసి వైస్ ఛైర్మన్, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘ నాయకులు బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా పోరాటం చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించటం సరైంది కాదన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 27న చలో అసెంబ్లీ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా నుంచి అత్యధికంగా ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మహా ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు, ఎపిటిఎఫ్ నాయకులు ప్రసంగించారు. మహా ధర్నాలో పెన్షనర్ల సంఘం నాయకులు అంకిరెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకులు చెన్నుపాటి మంజుల, సుబ్బారావు, వ్యవసాయ శాఖ నాయకులు వెంకటేశ్వరరావు పంచాయతీ రాజ్ నాయకులు సాగర్ రెడ్డి, ఆడిట్ శాఖ నాయకులు ఏడుకొండలు, ఇరిగేషన్ శాఖ కిరణ్, వెల్ఫేర్ శాఖ నుంచి మధు, వెటర్నరీ శాఖ నాయకులు రోజ్ కుమార్, లక్ష్మయ్య, ఎన్జీవో పట్టణ సంఘ అధ్యక్షులు కె.మంజేష్, ఎస్‌కె మగ్ధుమ్ ఫరీష్, సునీల్, కిషోర్, తోట శ్రీను, కరిముల్లా, సాల్మన్ రాజు, అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

అర్హులకు రూ.3.43 కోట్ల లబ్ధి

- కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ - కళ్యాణ మస్తు, షాదీతోఫా చెక్కులు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



చెక్కు అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

వివాహం చేసుకున్న అర్హులైన 416 మంది లబ్ధిదారులకు రూ.3.43 కోట్ల లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. మంగళవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి వైఎస్సార్ కళ్యాణమస్తు / షాదీ తోఫాలో 2023 అక్టోబర్, డిసెంబర్ - 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని వధువుల తల్లుల ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఒంగోలు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కార్యక్రమంలో కలెక్టర్ దినేష్ కుమార్, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని 416 మంది వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా లబ్ధిదారులకు 3 కోట్ల 43 లక్షల 50 వేల రూపాయల మెగా చెక్కును కలెక్టర్ దినేష్ కుమార్ అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ కార్యక్రమంలో 416 మంది లబ్ధిదారులకు 3 కోట్ల 43 లక్షల 50 వేల రూపాయలను వారి తల్లుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. 416 మంది లబ్ధిదారులలో ఎస్‌సిలు 202 మంది, ఎస్‌టిలు 10 మంది, బిసిలు 196 మంది, మైనారిటీలు ఐదుగురు, ఇతరులు ముగ్గురు ఉన్నారన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలలో కులాంతర వివాహాలు చేసుకున్నవారికి లక్షా 20 వేల రూపాయలు, వికలాంగుల కేటగిరిలో లక్షా 50 వేల రూపాయలు వధువు తల్లి ఖాతాలో ఆర్థిక సహాయం జమ చేయడం జరుగుతుందన్నారు. గత నాలుగు విడతలతో పాటు 5వ విడతతో కలిపి జిల్లాలో మొత్తం 1901 మంది లబ్ధిదారులకు 16.91 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఆడపిల్లలు పుట్టిన వెంటనే వారి తల్లి దండ్రులు ఒక భారంగా ఆలోచన చేస్తున్న సమయంలో వారి పెళ్ళి తల్లిదండ్రులకు భారం కాకూడదనే మంచి ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా కార్యక్రమం ద్వారా వారికి ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జంటలందరు డిగ్రీ, పీజీ వరకు చదువుకోవటం చాలా సంతోషమని కలెక్టర్ తెలిపారు. గతంలో జిల్లాలో బాల్య వివాహాలు పెద్ద సంఖ్యలో జరిగేవని, గత రెండు సంవత్సరాల నుండి జిల్లాలో బాల్య వివాహాలు సంఖ్య గణనీయంగా తగ్గాయని కలెక్టర్ తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి లబ్ధిదారుల తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, డిఆర్‌డిఎ పీడీ టి.వసుంధ, సచివాలయాల నోడల్ అధికారి ఉషారాణి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

బాపట్ల జిల్లా: నిరుపేదలకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా పథకం కింద వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు త్రైమాసికం నగదు పంపిణీ కార్యక్రమాన్ని తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వీక్షణ సమావేశం ద్వారా బటన్ నొక్కి ప్రారంభించారు. కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి చేతుల మీదుగా చెక్కు అందజేశారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ సిహెచ్ కృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని జె.రాజదిబోరా, డి ఆర్ డి ఏ అధికారులు పాల్గొన్నారు.

నిందితుడికి పదేళ్ల జైలు..

యువతిని మోసం చేసిన కేసులో కోర్టు తీర్పు

ప్రజాశక్తి-మద్దిపాడు

పెళ్లి పేరుతో యువతిని నమ్మించి మోసం చేసిన కేసులో నిందితుడికి 10 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.4 వేలు జరిమానా విధిస్తూ జిల్లా రెండవ అదనపు కోర్టు జడ్జి ఎంఏ సోమశేఖర్ మంగళవారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళ్తే మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో పోకూరి మహేష్ (24) అదే మండలానికి చెందిన యువతిని (21) పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి.. గర్భవతిని చేశాడు. అనంతరం అబార్షన్ చేయించి మోసం చేసిన ఘటనలో 2018 జూలై 16న మద్దిపాడు పోలీస్‌స్టేషన్లో కేసు నమోదయింది. సరైన సాక్ష్యాధారాలతో నిందితుడిపై నేర నిరూపణ చేసినందున జడ్జి పై విధంగా తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువతులను పెళ్లి చేసుకుంటానని మోసం చేసే వారికి ఈ తీర్పు గుణపాఠం అన్నారు.

ఈవీఎం గోడౌన్ పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న కలెక్టర్

ఒంగోలు నగరంలోని మామిడిపాలెంలోని ఎన్నికల ఓటింగ్ యంత్రాల భద్రపరచే గోదామును కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, అధికారులతో కలిసి మంగళవారం సందర్శించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా తనిఖీలలో భాగంగా ఈవిఎం, వివి ప్యాట్స్ భద్రపరిచిన గోదాము సీల్స్‌ను కలెక్టర్ పరిశీలించి సంబంధిత రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈవిఎం గోదాములో భద్రత పట్ల కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాస్, అధికారులు ఉన్నారు

టిడిపిలోకి మాజీ ఎమ్మెల్యే కుమారుడు

ప్రజాశక్తి-శింగరాయకొండ

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న పూర్ణచంద్రరావు

మండలంలో మంగళవారం రాత్రి వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి పలువురు చేరారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు మోరుబోయిన మాల కొండయ్య కుమారుడు మోరుబోయిన యోగానంద్ టీడీపీలో చేరారు. పాకల గ్రామ పంచాయతీలోని క్రాంతినగర్ పోతయ్యగారి పట్టపుపాలెంలో మత్స్యకారులు 20 కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీ లో చేరారు. కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మత్స్యకారులను పార్టీలోకి ఆహ్వానించారు.

అనేక నేరాలకు కారణం మద్యమే..

ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మాట్లాడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్

అనేక నేరాలకు మూల కారణం బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడమేనని, మద్యం మత్తులో చిన్నచిన్న విషయాలకు కూడా గొడవలు పడి తీవ్ర నేరాలకు పాల్పడుతున్నారని, కనుక బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకుంటే నేరాలు తగ్గుతాయని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో మంగళవారం జిల్లాలోని ఎస్సై, ఆపైస్థాయి పోలీసు అధికారులతో ఎస్పీ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్స్ లలో మంచిగా మాట్లాడే పోలీస్ సిబ్బందిని నియమించాలన్నారు. వివిధ సమస్యలతో వచ్చే బాధితులతో సామరస్యంగా మాట్లాడి వారి సమస్యను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామనే భరోసాను వారిలో కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ అనేది చాలా ముఖ్యమని, ఎస్.హెచ్.ఓ తప్పనిసరిగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం రోల్ కాల్ నిర్వహించి సిబ్బంది చెయ్యవలసిన విధులు గురించి, పై అధికారుల సూచించే విధుల గురించి దిశా నిర్దేశం చేయాలన్నారు.

గస్తీలు పటిష్టంగా నిర్వహించాలి. అప్పుడే నేరాలను కట్టడి చెయ్యగలమన్నారు. పగటి పూట గస్తీ నిర్వహించే పోలీస్ సిబ్బంది బ్యాంకులు, ఎటిఎం లు, నిర్మానుష్యమైన ప్రదేశాలు, బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ లు, రద్దీ ప్రదేశాలలో గస్తీ నిర్వహించాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు విడిచిపెట్టే సమయాలలో సదరు ప్రదేశాలలో గస్తీ నిర్వహిస్తూ ఆకతాయిల ఆగడాలను కట్టడి చేయాలన్నారు.

రాత్రి గస్తీని నిర్వహించే పోలీస్ సిబ్బంది తప్పనిసరిగా లాఠీ, విజిల్, టార్చ్ లైట్ వెంటబెట్టుకుని వెళ్లాలని, గస్తీ నిర్వహించే వాహనానికి పోలీస్ సైరన్ ఉండాలన్నారు.

రౌడీ షీటర్స్, చెడునడత కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. వారు మరల ఏదైనా నేరాలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. కౌన్సిలింగ్ కు హాజరుకానీ వారు ఎక్కడ వుంటున్నారు, వారి జీవనవిధానం, మరల ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉన్నదా వంటి విషయాలను తెలుసుకోవాలన్నారు. వేరే పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం వుంటుంటే సంబంధిత స్టేషన్ కు సమాచారం తెలియజెయ్యాలన్నారు. స్టేషన్ పరిధిలో నివాసం వుండే నేరస్థులు, చెడునడత కలిగిన వారి గురించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు పూర్తి అవగాహన ఉండాలన్నారు. వారి పూర్తి వివరాలు షీట్స్ లో నమోదు చెయ్యాలన్నారు. రౌడీ షీటర్స్ నేరాలకు పాల్పడకుండా వారిని బైండోవర్ చెయ్యాలని సూచించారు. రౌడీలు,చెడునడత కలిగిన వారు మరోసారి ఏదైనా నేరానికి పాల్పడితే సంబంధిత స్టేషన్ ఎస్.హెచ్.ఓ పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రౌడీషీటర్స్‌పై నమోదైన కేసుల విచారణ వేగవంతంగా నిర్వహించి, తగిన సాక్షాదారాలతో సంబంధిత కోర్టులలో అభియోగపత్రము దాఖలు చేయాలన్నారు. కేసు ట్రయిల్ త్వరగా జరిగే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సాక్షులు సరైన రీతిలో నిర్భయంగా సాక్ష్యం చెప్పేవిధముగా తర్ఫీదు ఇచ్చి ముద్దాయిలకు శిక్ష పడేవిధంగా కోర్ట్ ట్రయిల్ మానిటరింగ్ చెయ్యాలని పోలీస్ అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు.

త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనల తప్పక పాటించాలని, పోలీస్ అధికారులు సిబ్బంది నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలన్నారు. గత ఎన్నికలలో జరిగిన నేరాలను సమీక్షించి ఆయా ప్రాంతాల్లో ఈసారి పునరావతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అక్రమ మద్యం, నాటుసారా, నగదు అక్రమ రవాణాను కట్టడి చేయాలన్నారు. అందుకుగాను తరచు వాహన తనిఖీలు, అనుమానిత ప్రాంతాలలో సోదాలు, తరచు కార్డన్ అండ్ సెర్చ్ లు నిర్వహించాలన్నారు. ఎన్నికల ట్రబుల్ మాంగర్స్ ను బైండోవర్ చేయాలన్నారు. మిస్సింగ్ కేసులను చాల సీరియస్ గా తీసుకొని, పిర్యాదు వచ్చిన వెంటనే కేస్ నమోదు చేసుకొని వేగంగా దర్యాప్తు చేయాలన్నారు. ఈ సందర్భంగా విధుల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, బాపట్ల డిఎస్పి టి.వెంకటేశులు, చీరాల డిఎస్పి ఎస్.ప్రసాద్ రావు , రేపల్లె డిఎస్పి టి.మురళీకృష్ణ, ఏ.ఆర్.డి.ఎస్.పి ఎస్.చంద్ర మోహన్, ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జున రావు, ఎలక్షన్స్ సెల్ ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాస్ రెడ్డి , డిసిఆర్బి ఇన్స్పెక్టర్ పి.మురళీకృష్ణ, జిల్లాలోని ఇతర సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.